



# ప్రజా వాయిస్

PRAJA VOICE ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

WWW.PRAJAVOICE.IN

సంపుటి: 02 | సంచిక: 65 | ఎడిటర్: మేనం శ్యామ్ | బుధవారం 23-09-2026 | పేజీలు: 10


## సిరా చుక్క

యువ కవిత..!
యువత అంటే
దశ దిశ నిర్దేశించే నిర్దేశకులు
భవిష్యత్తుకు ప్రణాళికలు అల్లే దిక్సూచిలు
ప్రశ్నించే గొంతుకలు
ఎగిసిపడే నిప్పు రవ్వలు కానీ,
మతం మత్తులో మైకం కమ్మింది
కులం చిచ్చులో చిత్తు అవుతుంది
మద్యానికి అలవాటు అయిరు
గంజాయికి వ్యసనం అయిరు
స్మార్ట్ ఫోన్ కు బానిస అయిరు
ప్రశ్నించవలసిన గొంతుకలు
మౌనం వహిస్తున్నాయి
భవిష్యత్తు తరాలకు
భరోసానివ్వవలసిన గళం
నిశ్శబ్దంగా ఉన్నాయి
హక్కుల కోసం పోరాడవలసిన
యువతరం పరాగ ఉన్నాయి
మత పిచ్చిని మంటలో కలపండి
కుల పిచ్చి కూలదొయ్యండి
గంజాయి మత్తును విడనాడండి
స్మార్ట్ ఫోన్ కాలయాపన ఆపండి
భావితరానికి పునాదులు వేయండి
భవిష్యత్తు భారత్ ని నిర్మించండి
యువత చేతుల్లోనే
భవిష్యత్ భారతం

బాలు కత్తుల
సంస్థాన్ నారాయణపురం
యాదాద్రి భువనగిరి జిల్లా

# దళిత, గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం.!

- అట్టడుగు వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం దళితులకు.. ఎస్టీలకు 17 శాతం
- 27.5 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం
- అత్యాచార బాధితులకు పరిహారం వెంటనే అందించాలని ఆదేశం
- పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించాలని పిలుపు





**ప్రజా వాయిస్, హైదరాబాద్:** దళితులు, ఆదివాసీలు, గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సచివాలయంలో మంగళవారం ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నిరోధక చట్టం అమలుపై జరిగిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అట్టడుగు వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు.

**ఇందిరమ్మ స్ఫూర్తితో..**

సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిరాగాంధీని దళితులు, గిరిజనులు ఇప్పటికీ మరిచిపోలేదని సీఎం అన్నారు. 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీదేనని పేర్కొన్నారు. ఆమె స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

**ఇళ్లలో ప్రాధాన్యం..**

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో దళితులకు 31 శాతం, ఎస్టీలకు 17 శాతం ఇళ్లను మంజూరు చేసినట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

**విద్యకు పెద్దపీట..**

రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు ఉదయం అల్పాహారం అందిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 48 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యతోనే అట్టడుగు వర్గాల జీవితాల్లో శాశ్వత మార్పు వస్తుందని అన్నారు.

**బాధితులకు వెంటనే పరిహారం..**

అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. బాధితులకు అందించాల్సిన నష్టపరిహారాన్ని బడ్జెట్‌తో ముడిపెట్టకుండా ప్రత్యేక మార్గంలో వెంటనే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించాలని, రాజకీయాలకు అతీతంగా దళిత, గిరిజన వర్గాల అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# రిమ్స్‌లో అర్ధరాత్రి ఘోర విషాదం.!

- ఎస్ఎన్‌సీయూలో ఏసీ షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదం
- దట్టమైన పొగలో ఊపిరాడక ఇద్దరు నవజాత శిశువుల మృతి
- కిటికీలు పగలగొట్టి 26 మంది చిన్నారులను కాపాడిన సిబ్బంది
- మరో ఇద్దరి పరిస్థితి విషమం.. ఇతర ఆసుపత్రులకు తరలింపు
- ఘటనపై సమగ్ర విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



**ప్రజా వాయిస్, ఆదిలాబాద్:** ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో సోమవారం అర్ధరాత్రి ఘోర విషాదం చోటుచేసుకుంది. కంటికి రెప్పలా కాపాడాల్సిన నవజాత శిశువుల విభాగంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఎస్ఎన్‌సీయూ విభాగంలోని ఏసీ యూనిట్‌లో షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగి దట్టమైన పొగ వ్యాపించింది. దీంతో వార్డులో ఉన్న పసికందులు ఊపిరాడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**ఇద్దరు పసికందుల మృతి..**

రాత్రి 11.50 గంటల ప్రాంతంలో ప్రమాదం జరగడంతో ఆసుపత్రి ప్రాంగణంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. వార్డులోకి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ఆసుపత్రి సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు ప్రాణాలకు తెగించి కిటికీల అద్దాలు పగలగొట్టి లోపలికి వెళ్లారు. ఊపిరాడక కొట్టుమిట్టాడుతున్న దాదాపు 26 మంది చిన్నారులను బయటకు తీసుకొచ్చారు. అయితే ఈ ఘటనలో ఐదు రోజుల పసికందుతో పాటు మరో నవజాత శిశువు ప్రాణాలు కోల్పోయారు.

**26 మంది చిన్నారుల రక్షణ..**


సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదం నుంచి బయటపడిన చిన్నారులను వెంటనే ఆదిలాబాద్‌లోని వివిధ

మిగతా 2లో

# బొల్లారం ఆయుధాల చోరీపై సంచలన విషయాలు.!

- నాలుగు నెలల ముందే చోరీకి మల్లేష్ పథకం
- ఆదివారం సెలవు రోజునే దొంగతనానికి స్కెచ్
- చోరీ చేసిన ఆయుధాలను సంఘ విద్రోహశక్తులకు విక్రయించేందుకు ప్రయత్నం
- సోషల్ మీడియాలో ఆయుధాల కొనుగోలుదారుల కోసం గాలింపు
- సీసీటీవీల పనితీరుపై ఆర్మీ స్నేహితులను ఆరా తీసిన మల్లేష్

2లో



# రిమ్స్ ఘటనపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం.!

- ముగ్గురు చిన్నారుల మృతి అత్యంత బాధాకరం: కేటీఆర్
- మరో 23 మందికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్
- ప్రభుత్వ వైద్యరంగం నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని ఆరోపణ
- అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో పిల్లల వార్డులు, ఐసీయూల తనిఖీలకు డిమాండ్
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి



**ప్రజా వాయిస్, హైదరాబాద్:** ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగా జరిగిన ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. మరో 23 మంది చిన్నారులు గాయపడిన నేపథ్యంలో వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

**ప్రభుత్వంపై ఆరోపణలు..**

ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ వైద్య రంగం తీవ్రంగా దెబ్బతిన్నదని విమర్శించారు. రిమ్స్ ఆస్పత్రి దుస్థితిపై

మిగతా 2లో

# మాదాపూర్ ఓయో హోటల్‌లో యువతి మృతి.!

- ప్రియుడితో కలిసి హోటల్‌లో దిగిన విశాఖ యువతి
- అపస్మారక స్థితిలో ఆస్పత్రికి తరలింపు.. అప్పటికే మృతి
- వైద్యులు మృతి నిర్ధారించడంతో ప్రియుడు పరారీ
- యువతి తల, ముఖంపై తీవ్ర గాయాలు.. గదిలో రక్తపు మరకలు
- అనుమానాస్పద మృతిపై పోలీసుల దర్యాప్తు.. నిందితుడి కోసం గాలింపు



# బొగ్గు కరువు.. కరెంట్‌కు సంక్షోభం

- యాదాద్రిలో రెండు యూనిట్లు లాక్డౌన్
- విద్యుత్ ఉత్పత్తికి బ్రేక్
- తగ్గుతున్న బొగ్గు నిల్వలు
- పెరుగుతున్న విద్యుత్ డిమాండ్
- సాగు వేళ కరెంట్‌పై రైతన్నల్లో ఆందోళన



**ప్రజా వాయిస్ డెస్క్, హైదరాబాద్.** తెలంగాణ విద్యుత్ రంగానికి కీలకమైన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్)లో బొగ్గు సంక్షోభం తీవ్రతరం అవుతోంది. అవసరమైన స్థాయిలో బొగ్గు అందక ఇప్పటికే రెండు యూనిట్లు నిలిచిపోవడంతో 1,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. మరోవైపు ప్లాంట్‌లో కేవలం నాలుగు రోజులకే సరిపడే బొగ్గు నిల్వలు ఉన్నట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి.

**నిల్వలు నాలుగు రోజులే.. ముప్పు మిగిలిన యూనిట్లకు**

సీఈఏ నిబంధనల ప్రకారం థర్మల్ పవర్ ప్లాంట్లలో 21 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండాలి. అయితే యాదాద్రిలో ఆ స్థాయికి చాలా దూరంగా నిల్వలు పడిపోయినట్లు సమాచారం. సింగరేణి, ఒడిశాలోని నైనీ నుంచి బొగ్గు వస్తున్నప్పటికీ.. ప్లాంట్ అవసరాలకు సరిపడే స్థాయిలో సరఫరా లేకపోవడం సమస్యగా మారింది.

**బొగ్గు కొరత ఒక్క యాదాద్రిదే కాదు**

రాష్ట్రంలోని ఇతర థర్మల్ కేంద్రాల్లోనూ బొగ్గు నిల్వలు తగ్గుతున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. జెన్‌కో ప్లాంట్లలో కలిపి వినియోగించదగిన బొగ్గు నిల్వలు పరిమితంగా ఉన్నాయని, యాదాద్రి, కేటీపీపీల్లో నాలుగైదు రోజులకే సరిపడే నిల్వలు ఉన్నట్లు సమాచారం. జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గిన సమయంలో థర్మల్ విద్యుత్‌పై ఆధారపడాల్సిన పరిస్థితి ఉండటంతో బొగ్గు సరఫరా ప్రాధాన్యత సంతరించుకుంది.

**పెరుగుతున్న డిమాండ్.. తగ్గుతున్న ఉత్పత్తి**


ఒకవైపు విద్యుత్ అవసరాలు పెరుగుతుండగా.. మరోవైపు కీలక థర్మల్ యూనిట్లలో ఉత్పత్తికి అంతరాయాలు ఏర్పడుతున్నాయి. యాదాద్రిలో రెండు యూనిట్లు నిలిచిపోవడం ఈ ఒత్తిడిని మరింత పెంచుతోంది. రాష్ట్రంలోని థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరాను పెంచకపోతే ఉత్పత్తి కొనసాగింపుపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని విద్యుత్ రంగ వర్గాలు

మిగతా 2లో

# తాగునీరు వృథా చేస్తే కనెక్షన్ కట్.!

- జూబ్లీహిల్స్‌లో ఆకస్మిక తనిఖీలు .. ఐదుగురికి జరిమానాలు
- తొలిసారి పట్టుబడితే జరిమానా.. రెండోసారి కనెక్షన్ తొలగింపు
- నీటి సరఫరా వేళల్లో నగర వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం
- పైప్‌లైన్ లీకేజీలను 24 గంటల్లో అరికట్టాలని ఆదేశాలు
- అధికారుల నిర్లక్ష్యంపైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

2లో



## జూబ్లీహిల్స్ సీఐకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట.!

- అరెస్టు చేయొద్దంటూ పోలీసులకు మధ్యంతర ఆదేశాలు
- తదుపరి విచారణ వరకు బలవంతపు చర్యలు వద్దన్న ధర్మాసనం
- జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్ విచారణ
- ముందస్తు బెయిల్ నిరాకరించిన తెలంగాణ హైకోర్టు
- హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసిన శ్రీనివాసులు రెడ్డి



**ప్రజా వాయిస్, హైదరాబాద్:** మహిళపై లైంగిక వేధింపుల ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురైన జూబ్లీహిల్స్ మాజీ సీఐ శ్రీనివాసులు రెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. తదుపరి విచారణ వకు ఆయనను అరెస్టు చేయవద్దని, ఎలాంటి బలవంతపు చర్యలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

**ధర్మాసనం మధ్యంతర ఆదేశాలు**

ఈ కేసును జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. విచారణ సందర్భంగా హైదరాబాద్ నగర పోలీసులకు పై ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.

**లైంగిక వేధింపుల ఆరోపణలు**

మహిళను లైంగికంగా వేధించడంతో పాటు బ్లాక్‌మెయిల్ చేసి బలవంతంగా అబార్షన్ చేయించారంటూ శ్రీనివాసులు రెడ్డిపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇటీవల ఆయనను సస్పెండ్ చేసింది. ఆరోపణలకు సంబంధించిన కేసులో ఆయన ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు నిరాకరించింది.

**హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు**

తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించడంతో శ్రీనివాసులు రెడ్డి ఆ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం తదుపరి విచారణ వరకు అరెస్టు లేదా ఇతర బలవంతపు చర్యలు చేపట్టవద్దని మధ్యంతర రక్షణ కల్పించింది.

# ఎమ్మెల్సీ రేసులో పున్నా కైలాష్ నేత

- గవర్నర్ కోటాలో మూడు స్థానాల భర్తీకి కసరత్తు
- కాంగ్రెస్ పరిశీలనలో బీసీ నేత పేరు



**ప్రజా వాయిస్ డెస్క్, హైదరాబాద్:** తెలంగాణలో గవర్నర్ కోటాలో భర్తీ కానున్న ఎమ్మెల్సీ స్థానాలపై కాంగ్రెస్‌లో చర్చ మొదలైంది. ఖాళీ కానున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి పున్నా కైలాష్ నేతకు దక్కే అవకాశాలున్నాయనే ప్రచారం రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. బీసీ సామాజికవర్గానికి చెందిన కైలాష్ నేత పేరును కాంగ్రెస్ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు సమాచారం.విద్యార్థి నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన పున్నా కైలాష్ నేత.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగారు. పార్టీకి కష్టకాలం ఎదురైన సమయంలోనూ కాంగ్రెస్‌ను వీడకుండా అధిష్టానం అప్పగించిన బాధ్యతలను నిర్వహించిన నేతగా ఆయనకు పార్టీలో గుర్తింపు ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

**మునుగోడు బైపోల్‌లో కీలక పాత్ర**

మునుగోడు ఉప ఎన్నికల సమయంలో కైలాష్ నేత కాంగ్రెస్ పార్టీకి నమ్మకంగా పనిచేశారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. ఆ సమయంలో అధికార బీఆర్ఎస్ నుంచి రాజకీయంగా మంచి అవకాశాలు వచ్చినప్పటికీ వాటిని వదులుకుని కాంగ్రెస్‌లోనే కొనసాగారని చెబుతున్నారు. పార్టీ ప్రయోజనాల కోసం పనిచేసిన నాయకుడిగా అధిష్టానం దృష్టిలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడిందనే చర్చ సాగుతోంది.

**డీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు**

కైలాష్ నేత రాజకీయ సేవలను గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు డీసీసీ అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించింది. అప్పటి నుంచి పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు పనిచేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నియోజకవర్గాల వారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని పేర్కొంటున్నాయి.

**సీఎం రేవంత్‌రెడ్డితో సాన్నిహిత్యం**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సన్నిహితుడిగా కైలాష్ నేతకు ఉన్న గుర్తింపు కూడా ఎమ్మెల్సీ అవకాశం విషయంలో చర్చకు కారణమవుతోంది. బీసీ సామాజికవర్గానికి చెందిన నాయకుడిగా, పార్టీ కోసం కష్టకాలంలో పనిచేసిన నేతగా ఆయనకు ప్రాధాన్యత లభించే అవకాశం ఉందనే అభిప్రాయాలు కాంగ్రెస్ శ్రేణుల్లో వినిపిస్తున్నాయి.

**మూడు స్థానాలపై ఉత్కంఠ**

గవర్నర్ కోటాలో భర్తీ కానున్న మూడు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి కాంగ్రెస్ అధిష్టానం వివిధ సామాజిక, రాజకీయ సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలో పున్నా కైలాష్ నేత పేరు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.అయితే కైలాష్ నేతకు ఎమ్మెల్సీ పదవి ఖరారైనట్లు ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. తుది నిర్ణయం కాంగ్రెస్ అధిష్టానం, సంబంధిత రాజ్యాంగ ప్రక్రియపై ఆధారపడి ఉంటుంది. దీంతో గవర్నర్ కోటాలో భర్తీ కానున్న మూడు స్థానాల్లో ఎవరికి అవకాశం దక్కనుందనే అంశం తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది.

## బొల్లారం ఆయుధాల చోరీపై సంచలన విషయాలు.!

**ప్రజా వాయిస్, హైదరాబాద్:**బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌లో జరిగిన ఆయుధాల చోరీ కేసులో నిందితుడు మల్లేష్‌ను విచారించిన పోలీసులు కీలక విషయాలను వెల్లడించారు. దాదాపు నాలుగు నెలల ముందే ఆయుధాల చోరీకి అతడు పథకం రచించినట్లు దర్యాప్తులో గుర్తించినట్లు తెలిపారు. ఆదివారం సెలవు రోజు కావడంతో గార్డు ఇన్‌చార్జ్‌లు, ఆర్మీ అధికారుల కదలికలు తక్కువగా ఉంటాయని భావించి అదే రోజును చోరీకి ఎంచుకున్నట్లు పేర్కొన్నారు.

**ఆయుధాల విక్రయానికి పథకం..**

చోరీ చేసిన ఆయుధాలను సంఘ విద్రోహశక్తులకు విక్రయించాలని మల్లేష్ భావించినట్లు పోలీసులు తెలిపారు. ఇందుకోసం సామాజిక మాధ్యమాల్లో ఆయుధాలు కొనుగోలు చేసే వ్యక్తుల కోసం అతడు వెతికినట్లు గుర్తించామని చెప్పారు. వాటి ద్వారా వచ్చే డబ్బుతో తన ఆర్థిక నష్టాలను పూడ్చుకోవాలని మల్లేష్ భావించినట్లు వెల్లడించారు.

**ఆర్మీ అధికారులపై కక్ష..**

మల్లేష్ దాదాపు 16 ఏళ్ల పాటు మద్రాస్ రెజిమెంట్‌లో పనిచేసినట్లు పోలీసులు తెలిపారు. మరో మూడేళ్ల సర్వీసు ఉన్నప్పటికీ విధుల నుంచి తొలగించడంతో ఆర్మీ అధికారులపై అతడికి కక్ష పెరిగినట్లు పేర్కొన్నారు. మద్రాస్ బెటాలియన్ నుంచి ఆయుధాలను చోరీ చేయడం ద్వారా అధికారుల ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో పథకం వేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు.

**సీసీటీవీలపై ఆరా..**

ఆర్మీలో తనకు పరిచయమున్న ఇన్‌చార్జ్ నాయక్ వినోద్, మ్యాగజైన్ ఇన్‌చార్జ్ బల్లి మధు, గార్డు ఇన్‌చార్జ్ హవాల్దార్ కేవీ రమణ, క్వార్టర్ గార్డు ఇన్‌చార్జ్ నిరేష్‌తో మల్లేష్ తరచూ ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. మద్రాస్ రెజిమెంట్‌లో సీసీటీవీ కెమెరాలను ఎప్పుడు ఆఫ్ చేస్తారనే విషయంపై కూడా వారిని ఆరా తీసినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. మల్లేష్ ఇచ్చిన సమాచారంతో చోరీకి ముందు అతడి కదలికలు, ఆయుధాల చోరీ వెనుక ఉద్దేశాలపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## మాదాపూర్ ఓయో హోటల్‌లో యువతి మృతి.!

**ప్రజా వాయిస్, హైదరాబాద్:**హైదరాబాద్ ఐటీ హబ్ మాదాపూర్‌లో ఓ యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది. ప్రియుడితో కలిసి సిద్ధిఖీనగర్‌లోని ఓ ఓయో హోటల్‌లో బస చేసిన విశాఖపట్నానికి చెందిన షారన్ నిఖిత టోప్నో(23) మృతిచెందింది. ఈ ఘటన మంగళవారం వేకువజామున వెలుగులోకి వచ్చింది.

**ఆస్పత్రికి తీసుకెళ్లి.. పరారీ**

నిఖిత తన ప్రియుడు శ్రీనివాస రవితేజతో కలిసి సోమవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో హోటల్‌లో గది తీసుకుని దిగినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున తీవ్ర అపస్మారక స్థితిలో ఉన్న నిఖితను రవితేజ, హోటల్ సిబ్బంది కలిసి కొండాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి ఆమె అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో రవితేజ అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు.

**తల, ముఖంపై గాయాలు..**

సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు ఆస్పత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. నిఖిత ముఖం, తలపై గాయాలు, వాపులు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం పోలీసులు హోటల్ గదిని పరిశీలించగా గోడలు, బెడ్‌షీట్‌పై రక్తపు మరకలు కనిపించినట్లు తెలిపారు. దీంతో యువతి మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి

**సాక్ష్యాల సేకరణ..**

పోలీసులు క్లూస్ బృందాన్ని రంగంలోకి దించి హోటల్ గదిలో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా నిఖిత మృతికి అసలు కారణం స్పష్టమవుతుందని పోలీసులు తెలిపారు.

**సాక్ష్యాల సేకరణ..**

పోలీసులు క్లూస్ బృందాన్ని రంగంలోకి దించి హోటల్ గదిలో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా నిఖిత మృతికి అసలు కారణం స్పష్టమవుతుందని పోలీసులు తెలిపారు.

**ప్రియుడి కోసం గాలింపు..**

ఘటన అనంతరం ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పరారైన రవితేజ కోసం పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఐటీ కారిడార్ పరిసరాల్లోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ అతడి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. యువతి మృతికి గల పూర్తి కారణాలు, ఘటనకు సంబంధించిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## తాగునీరు వృథా చేస్తే కనెక్షన్ కట్.!



**ప్రజా వాయిస్, హైదరాబాద్:**హైదరాబాద్ మహానగరంలో తాగునీటి వృథాను అరికట్టేందుకు జలమండలి కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. ఎల్-నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులతో మంజీరా, సింగూరు ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించాలని ప్రజలకు సూచిస్తోంది. అయినప్పటికీ తాగునీటితో వాహనాలు, ఫ్లోర్లు కడగడం, నల్లాలు తెరిచి ఉంచడం, నీటి ట్యాంకులు పొంగిపొర్లుతున్నా పట్టించుకోకపోవడం వంటి ఘటనలు కొనసాగుతుండటంతో అధికారులు చర్యలను ముమ్మరం చేశారు.నీటి వృథాపై గతంలో అవగాహన కల్పించడంతో పాటు హెచ్చరికలు జారీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.1,000 నుంచి రూ.20,000 వరకు జరిమానాలు విధించారు. తాజాగా సోమవారం ఉదయం నీటి సరఫరా సమయంలో జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన అధికారులు.. తాగునీటిని అనవసరంగా వృథా చేస్తున్న ఐదుగురు వినియోగదారులను గుర్తించి జరిమానాలు విధించారు.

**రెండోసారి పట్టుబడితే కనెక్షన్ తొలగింపు**

తొలిసారి తాగునీటిని వృథా చేస్తూ పట్టుబడిన వారికి నిబంధనల ప్రకారం జరిమానా విధిస్తామని జలమండలి స్పష్టం చేసింది. అదే వినియోగదారుడు రెండోసారి ఉల్లంఘనకు పాల్పడితే సంబంధిత నీటి కనెక్షన్‌ను తొలగించే చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. జరిమానాలు విధించడం తమ లక్ష్యం కాదని.. నీటి వృథాను పూర్తిగా అరికట్టడమే ఉద్దేశమని అధికారులు తెలిపారు.

**లీకేజీలపై కూడా కొరడా**

ప్రజలకు నీటి పొదుపుపై సూచనలు చేస్తున్న జలమండలి.. తన పరిధిలోని పైప్‌లైన్ లీకేజీలపైనా ప్రత్యేక దృష్టి సారించింది. నగరంలో 15 వేల కిలోమీటర్లకు పైగా విస్తరించిన తాగునీటి పైప్‌లైన్ వ్యవస్థలో ఎక్కడైనా లీకేజీ గుర్తిస్తే గరిష్ఠంగా 24 గంటల్లోపు మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. లీకేజీ సమాచారం తెలిసినప్పటికీ నిర్ణీత సమయంలో స్పందించని అధికారులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది.ప్రజలు వృథా చేసే ప్రతి నీటి చుక్క రేపు మరొకరి అవసరాన్ని తీర్చగలదని జలమండలి పేర్కొంది. నీటి సమర్థ నిర్వహణలో ప్రజలతో పాటు అధికారులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని, ఎవరి నిర్లక్ష్యాన్నీ సహించబోమని తేల్చిచెప్పింది.

## రిమ్స్‌లో అర్ధరాత్రి ఘోర విషాదం.!

ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మరో ఇద్దరు చిన్నారుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

**విచారణకు సీఎం ఆదేశం..**

రిమ్స్‌లో జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పురిటిలోనే ఇద్దరు పసికందులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి కారణాలు, బాధ్యులెవరనే అంశంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సూచించారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని ఆసుపత్రుల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని స్పష్టం చేశారు.

# బొగ్గు కరువు.. కరెంట్‌కు సంక్షోభం



మొదటి పేజీ తరువాయి

పేర్కొంటున్నాయి.

**రైతన్నకు కరెంట్ భరోసా ఎక్కడ**

విద్యుత్ సరఫరాలో ఏర్పడే ఏ అంతరాయమైనా వ్యవసాయ రంగంపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. బోర్లు, వ్యవసాయ మోటార్లపై ఆధారపడే రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా కీలకం. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాపై గ్రామాల నుంచి ఆందోళనలు వ్యక్తమైనట్లు నివేదికలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బొగ్గు కొరత మరింత తీవ్రమైతే సాగు సమయంలో విద్యుత్ సరఫరాపై రైతుల్లో ఆందోళన పెరిగే అవకాశం ఉంది.

**నైనీ బొగ్గుపై ఆశలు**

సంక్షోభాన్ని అధిగమించేందుకు ఒడిశాలోని నైనీ గనుల నుంచి యాదాద్రికి బొగ్గు సరఫరాను పెంచేందుకు సింగరేణి చర్యలు చేపట్టింది. ప్రస్తుతం రోజుకు సుమారు 2,100 టన్నులుగా ఉన్న సరఫరాను దశలవారీగా 10 వేల నుంచి 14 వేల టన్నులకు పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు సింగరేణి అధికారులు వెల్లడించారు.

**ప్రభుత్వానికి ముందున్న సవాల్**

బొగ్గు సరఫరాను పెంచడం, నిలిచిపోయిన యూనిట్లను అందుబాటులోకి తీసుకురావడం, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను నిర్వహించడం, వ్యవసాయానికి అవసరమైన సరఫరాను కొనసాగించడం ఇప్పుడు విద్యుత్ వ్యవస్థ ముందున్న ప్రధాన సవాళ్లుగా మారాయి.యాదాద్రిలో మొదలైన బొగ్గు కరువు.. విద్యుత్ ఉత్పత్తిపై పడుతున్న ప్రభావం.. పెరుగుతున్న డిమాండ్.. సాగు సమయంలో రైతన్నకు కరెంట్ అవసరం.. ఇవన్నీ కలిపి తెలంగాణ విద్యుత్ వ్యవస్థకు కీలక పరీక్షగా మారుతున్నాయి. బొగ్గు సరఫరా ఎంత వేగంగా పుంజుకుంటుందో, నిలిచిన యూనిట్లు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయో ఇప్పుడు ప్రధానంగా చూడాల్సిన అంశంగా మారింది.

## రిమ్స్ ఘటనపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం.!

మొదటి పేజీ తరువాయి



బీఆర్ఎస్ జిల్లా నేతలు గతంలో పలుమార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించినప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. పిల్లల వార్డులో కనీస నిర్వహణ, ప్రభుత్వ పర్యవేక్షణ లోపించిందని ఆరోపించారు.

**అన్ని ఆస్పత్రుల్లో తనిఖీలు..**

ఆదిలాబాద్ రిమ్స్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లోని పిల్లల వార్డులు, ఐసీయూలను నిపుణులతో వెంటనే తనిఖీ చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. ఆస్పత్రుల నిర్వహణ, భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

**రూ.25 లక్షల పరిహారం..**

పసిపిల్లలను కోల్పోయి విషాదంలో ఉన్న బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కేటీఆర్ కోరారు. మృతి చెందిన ప్రతి చిన్నారి కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదంలో గాయపడిన చిన్నారులకు ప్రత్యేక వైద్య చికిత్స అందించాలని కోరారు.

## గణేశ్ నిమజ్జనంలో కొండచిలువతో డ్యాన్స్.!

- నిమజ్జన వేడుకల్లో కొండచిలువతో యువతి హంగామా
- మెడలో భారీ కొండచిలువను వేసుకుని నృత్యం
- సమాచారం అందగానే రంగంలోకి దిగిన జంతు సంరక్షణ బృందం
- ఐదు రోజుల పాటు డ్యాన్స్ బృందం కోసం గాలింపు
- మధురానగర్ పోలీసుల సాయంతో కొండచిలువ రక్షణ



ప్రజా వాయిస్, హైదరాబాద్:హైదరాబాద్‌లో జరిగిన గణేశ్ నిమజ్జన వేడుకల్లో కొండచిలువతో డ్యాన్స్ చేయడం తీవ్ర కలకలం రేపింది. విశాఖపట్నానికి చెందిన ఓ డ్యాన్స్ బృందం నిమజ్జన వేడుకల్లో ప్రదర్శన ఇచ్చింది. ఈ సందర్భంగా బృందానికి చెందిన ఓ యువతి తన మెడలో భారీ కొండచిలువను వేసుకుని నృత్యం చేయడంతో అక్కడున్న వారు ఆశ్చర్యానికి గురయ్యారు.

**రంగంలోకి జంతు సంరక్షణ బృందం..**

కొండచిలువతో యువతి డ్యాన్స్ చేస్తున్న విషయం వెలుగులోకి రావడంతో గ్రేటర్ హైదరాబాద్ సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాలిటీ టు అనిమల్స్ బృందం వెంటనే రంగంలోకి దిగింది. డ్యాన్స్ బృందాన్ని గుర్తించేందుకు సుమారు ఐదు రోజుల పాటు ఆరా తీసింది.

**విశాఖ బృందం గుర్తింపు..**

మధురానగర్ పోలీసుల సహకారంతో ఎట్టకేలకు విశాఖకు చెందిన డ్యాన్స్ బృందాన్ని గుర్తించి పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న ఇండియన్ రాక్ పైథాన్‌ను పోలీసులు, జంతు సంరక్షణ బృందం స్వాధీనం చేసుకుని రక్షించింది.

**పోలీసుల దర్యాప్తు..**

కొండచిలువను మెడలో వేసుకుని బహిరంగంగా నృత్యం చేయడంపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కొండచిలువను ఎక్కడి నుంచి తీసుకొచ్చారు, దానిని ప్రదర్శనలోకి ఎలా తీసుకువచ్చారు, ఘటనకు బాధ్యులెవరనే అంశాలపై విచారణ కొనసాగుతోంది.




## కాంగ్రెస్ పాలనలో ఎండిపోయిన గోదావరి

- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆందోళన
- నిమజ్జనానికి నీళ్లు లేక భక్తుల ఇబ్బందులు
- కన్నెపల్లి పంప్ హౌస్, ఎల్లంపల్లి నీటిని వెంటనే విడుదల చేయాలని చందర్ డిమాండ్

**ప్రజా వాయిస్ గోదావరిఖని** గోదావరి బ్రిడ్జ్ వద్ద రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకుడు కోరుకంటి చందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన వల్లనే నేడు గోదావరి నది పూర్తిగా ఎండిపోయిందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి నదిని ఏడాది పొడవునా సముద్రాన్ని తలపించేలా నిండుకుండలా ఉంచారని కొనియాడారు. అపర భగీరథుడిలా కేసీఆర్ నీటిని అందించి మత్స్యకారులందరికీ జీవనోపాధి కల్పించారని గుర్తుచేశారు. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత గోదావరి ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వినాయక నిమజ్జనోత్సవాలు జరుగుతున్న వేళ, గోదావరిలో నీళ్లు లేకపోవడంతో విగ్రహాలను ఎక్కడ నిమజ్జనం చేయాలో తెలియక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితిపై బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఎల్లంపల్లిలో నిల్వ ఉన్న నీటిని వెంటనే గోదావరిలోకి విడుదల చేయాలని మరియు కన్నెపల్లి పంప్‌హౌస్‌ను వెంటనే ప్రారంభించాలని కోరారు.

## జూరాల నీటి విషయంలో రైతులను తప్పుదోవ పట్టించొద్దు

- రైతులను కాపాడుకోవడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం
- తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి అన్యాయం చేయడం లేదు
- నీటి విషయంలో రాజకీయాలు కాదు వాస్తవాలు, లెక్కలు, శాస్త్రీయ విధానం ముఖ్యం
- రైతులు అప్రమత్తంగా ఉండాలి
- రైతుల ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గదు
- మంత్రి జూపల్లి కృష్ణారావు



**ప్రజా వాయిస్.. వనపర్తి** జూరాల ప్రాజెక్టు నుంచి నీటి విడుదల విషయంలో కొంతమంది చేస్తున్న హంగామా చూస్తుంటే రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమన్నట్లుగా ఉంది.ఒక టీఎంసీ నీటికి ఎంత బాష్పీభవనం (ఆవిరి) జరుగుతుంది? ప్రాజెక్టులో ఎంత నీరు అందుబాటులో ఉంది? ఇన్‌ఫ్లో ఎంత వస్తోంది? అవుట్‌ఫ్లో ఎంత ఉంది? కర్ణాటకలో వర్షపాతం, అక్కడి ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి? అనే వాస్తవాలను పరిశీలించకుండా మాట్లాడటం సరికాదు.

### రైతులను కాపాడుకోవడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం.

కావాలంటే జూరాల నీటి లెక్కలను అధికారులతో కలిసి పరిశీలించండి. వాస్తవాలు తెలుసుకోండి. రైతులను తప్పుదోవ పట్టించేలా రాజకీయ ఆరోపణలు చేయడం వల్ల ఒక్క చుక్క నీరు కూడా పెరగదు.కర్ణాటక నుంచి వచ్చే నీటిపై కూడా వాస్తవ పరిస్థితులను ప్రజలకు చెప్పాలి. వర్షాలు, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, ఇన్‌ఫ్లో, విడుదల వంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని నీటి నిర్వహణ చేయాల్సి ఉంటుంది.తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి అన్యాయం చేయడం లేదు. రైతుల పంటలను కాపాడేందుకు అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.రైతుల సమస్యలపై మాట్లాడటానికి ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ నీటి లభ్యతపై వాస్తవాలు చెప్పకుండా హడావుడి చేయడం, రైతుల్లో ఆందోళన కలిగించడం బాధ్యతారాహిత్యం.నీటి విషయంలో రాజకీయాలు కాదు—వాస్తవాలు, లెక్కలు, శాస్త్రీయ విధానం ముఖ్యం.రైతులు అప్రమత్తంగా ఉండాలి. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ పంటలను కాపాడుకునేలా ప్రభుత్వం అవసరమైన సూచనలు, చర్యలు తీసుకుంటుంది.రైతుల ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గదు. రైతుల పంటలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం.

## భీమిని తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ పంజా

- లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ జి పి ఓ దుర్గా ప్రసాద్



**ప్రజా వాయిస్ మంచిర్యాల క్రైమ్**.మంచిర్యాల జిల్లా భీమిని మండలంలో ఏసీబీ అధికారుల దాడి స్థానికంగా సంచలనం సృష్టించింది. సాదాబైనామా పట్టా చేయడానికి లంచం డిమాండ్ చేసిన జీపీవో (GPO) ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్గా చిక్కారు.పెద్దంపేట గ్రామానికి చెందిన మహమ్మద్ ఫకీర్ అనే రైతుకు సంబంధించిన సాదాబైనామా పట్టా మార్పిడి చేయించేందుకు జీపీవో దుర్గాప్రసాద్ బాధితుడిని లంచం కోరారు. దీనిపై బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారి సూచన మేరకు పథకం ప్రకారంగా మంగళవారం వ్యవహారం నడిచింది. మహమ్మద్ ఫకీర్ నుంచి రూ. 80,000 లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ డీఎస్పీ మధు ఆధ్వర్యంలోని సిబ్బంది దాడి చేసి దుర్గా ప్రసాద్ ను అదుపులోకి తీసుకున్నారు.బయట లంచం తీసుకుంటుండగా పట్టుకుని అతన్ని కార్యాలయానికి తరలించారు. జీపీవో వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు, ప్రభుత్వ విధుల్లో అవినీతికి పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఏసీబీ అధికారులు హెచ్చరించారు.



## విద్యార్థుల భద్రతకు ముప్పు.. ముళ్లపొదల తొలగింపునకు ఆందోళన

**ప్రజా వాయిస్, ఆసిఫాబాద్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండల పరిధిలోని పెంచికల్‌పేట్–బెజ్జూర్ ప్రధాన రహదారిపై లోడ్‌పల్లి గ్రామ సమీపంలో విద్యార్థులు, ఆటో యూనియన్ సభ్యులు రాస్తారోకో నిర్వహించారు. రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు, గడ్డి విపరీతంగా పెరిగి రోడ్డు కనిపించకుండా పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్కూల్, కాలేజీలకు వెళ్లే విద్యార్థులతో పాటు ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాల ముప్పు ఉందని పేర్కొన్నారు. సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే రహదారికి ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలు, గడ్డిని తొలగించి రహదారిని శుభ్రం చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు.

## ఫ్లెక్సీలకే పరిమితమైన ప్లాస్టిక్ నిషేధం

- మార్కెట్ లో యథేచ్ఛగా కవర్ల వినియోగం
- పట్టించుకోని మంథని మున్సిపల్ అధికారులు
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ ఆగ్రహం






**ప్రజా వాయిస్ మంథని** పురపాలక సంఘం పరిధిలో నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై మున్సిపల్ అధికారుల వైఖరి 'ప్రచారానికి మాత్రమే పరిమితం' అన్న చందంగా మారింది. ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నామంటూ పట్టణంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రచారాలకే పరిమితమవుతున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో ఆంక్షలు అమలు చేయడం లేదని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పట్టణంలోని ప్రధాన బజార్లు, కూరగాయల మార్కెట్, కిరాణా, బేకరీ మరియు మాంసం దుకాణాల్లో ప్రభుత్వం నిషేధించిన 75 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను యథేచ్ఛగా విక్రయిస్తూ వినియోగిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట "ప్లాస్టిక్ వాడకం నిషేధం – అవగాహన" పేరుతో భారీ బ్యానర్లు కట్టిన అధికారులు, దాడులు నిర్వహించి జరిమానాలు విధించడంలో మాత్రం తీవ్రంగా విఫలమయ్యారని డివైఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ మండిపడ్డారు.

### గతంలో జరిమానాలు.. ఇప్పుడేమో ఉదాసీనత!

గతంలో చెత్త నివారణ పేరుతో నిరుపేద చిన్న వ్యాపారుల షాపుల ముందు చిన్న కాగితం ముక్క కనిపించినా రూ.2,000 నుంచి రూ.3,000 వరకు ముక్కుపిండి ఫైన్లు వసూలు చేసిన మున్సిపల్ సిబ్బంది, ఇప్పుడు టన్నుల కొద్దీ ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్, చైర్మన్, సంబంధిత అధికారులు కేవలం ఫోటోలకు ఫోజులిచ్చి ప్రచారం చేసుకోవడానికే ప్రాధాన్యమిస్తున్నారని విమర్శించారు. అధికారులు ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని వీడి పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు తక్షణమే ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణానికి హాని కలిగించని కాగితపు సంచులు, నూలు (కాటన్), జూట్ బ్యాగుల వాడకంపై ప్రజల్లో, వ్యాపారుల్లో విస్తృత అవగాహన కల్పించాలని పట్టణ ప్రజలతో పాటు డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## బిక్కవాగు వంతెన కోసం యువనేత ఆమరణ దీక్ష

- రెండో రోజుకు చేరిన ఆమరణ నిరాహార దీక్ష
- పార్టీలకు అతీతంగా మద్దతు తెలిపిన రాజకీయ, యువజన సంఘాల నాయకులు
- దీక్ష రెండురోజులు పూర్తయిన స్పందించిన అధికారులు, ఎమ్మెల్యే కవ్వంపల్లి

**ప్రజా వాయిస్, ఇల్లంతకుంట** ( సెప్టెంబర్ 22 ): మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం అనంతారం బిక్కవాగు వంతెన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ అక్కెం నాగరాజు ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది. నాగరాజు చేపట్టిన దీక్షకు పార్టీలకతీతంగా వివిధ పార్టీల నాయకులు, యువకులు సంఘీభావం తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ఆనంతారం బిక్కవాగు వంతెన నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ యువజన నాయకుడు అక్కెం నాగరాజు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజుకు చేరుకుందని ఎమ్మెల్యే డా, కవ్వంపల్లి సత్యనారాయణ బ్రిడ్జి పూర్తి చేస్తానని హామీ ఇచ్చి సంవత్సరం దాటిన పనులు చేపట్టకపోవడంతో, వంతెన పనులు అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీక్ష రెండో రోజుకు చేరుకున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో కముటం రాములు, చొప్పరి రాంచంద్రం, వొల్లాల రవి, ఆకుల శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## మూత్రశాలగా మారిన పశు వైద్యశాల!

- పశు వైద్యశాల ఆవరణలో బహిరంగ మూత్ర విసర్జన
- గేటు లేకపోవడంతో ఆకతాయిల ఆగడాలు.. వెదజల్లుతున్న తీవ్ర దుర్గంధం
- విధుల్లో ఉన్న మహిళా డాక్టర్ కు, సిబ్బందికి తప్పని అవస్థలు
- శిథిలావస్థకు చేరిన భవనం
- ఏ క్షణాన కూలుతుందోనన్న ప్రాణ భయం
- వెంటనే గేటు ఏర్పాటు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి



**ప్రజా వాయిస్ పెద్ద శంకరంపేట:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని పశు వైద్యశాల పరిస్థితి దయనీయంగా మారింది. మూగ జీవాలకు వైద్యం అందించాల్సిన ఈ ఆసుపత్రి ఆవరణ ఇప్పుడు కొందరు ఆకతాయిల నిర్వాకం వల్ల మూత్రశాలగా మారిపోయింది. ఆసుపత్రి చుట్టూ కనీస ప్రహరీ రక్షణ, ప్రధాన ద్వారానికి గేటు లేకపోవడంతో.. కొందరు వ్యక్తులు యథేచ్ఛగా ఆసుపత్రి ఆవరణలోకి ప్రవేశించి బహిరంగంగా మూత్ర విసర్జన చేస్తున్నారు. దీని కారణంగా ఆసుపత్రి పరిసరాలన్నీ తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఈ దుర్వాసన భరించలేక ఆసుపత్రికి పశువులను తీసుకొచ్చే రైతులు, చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా పశువైద్యాధికారికి ఈ పరిస్థితి ప్రాణసంకటంగా మారింది. ఒకవైపు భరించలేని దుర్గంధం, మరోవైపు ఆకతాయిల సంచారంతో మహిళా సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి, మానసిక ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి తోడు ఆసుపత్రి భవనం కూడా పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. భవనం గోడలు పగుళ్లు బారి, పెచ్చులు ఊడిపడుతుండటంతో ఏ క్షణాన పైకప్పు కూలి మీద పడుతుందోనన్న భయంతో సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వర్తించాల్సి వస్తోంది. కనీస మౌలిక సదుపాయాలు, అరకొర వసతుల మధ్య సరైన వైద్య సేవలు అందించడం వారికి పెద్ద సవాలుగా మారింది.ప్రతిరోజూ ఈ దుర్వాసన మరియు శిథిల భవనం మధ్య డ్యూటీ చేయడం నరకప్రాయంగా మారిందని వైద్య సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఆసుపత్రి ఆవరణలోకి అపరిచితులు రాకుండా ఉండేందుకు తక్షణమే ఒక ఇనుప గేటును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అలాగే శిథిలావస్థలో ఉన్న భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టి, మహిళా సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సిబ్బంది ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

## గుడిసెల్లో పేదలు.. పక్కా ఇళ్లున్న వారికి డబుల్ బెడ్రూం ఇళ్లా?

**ప్రజా వాయిస్ కగజ్ నగర్** కాగజ్‌నగర్ మండలం నిలువ నీడ లేక గుడిసెల్లో, అద్దె ఇళ్లలో జీవిస్తున్న నిరుపేదలు ఒకవైపు.. సొంతంగా పక్కా ఇళ్లు ఉన్న వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించారన్న ఆరోపణలు మరోవైపు. కాగజ్‌నగర్ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులపై స్థానికంగా చర్చ మొదలైంది.

### నిరుపేదల ఎదురుచూపులు

ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ గుడిసెల్లో జీవిస్తున్న కుటుంబాలు తమకు సొంత ఇల్లు ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పక్కా ఇళ్లు ఉన్న కొందరికి కూడా ప్రభుత్వ ఇళ్లు కేటాయించారనే ఆరోపణలు రావడంతో తమకు అన్యాయం జరిగిందని పలువురు నిరుపేదలు వాపోతున్నారు.

### అర్హత ఎవరికీ?


ప్రభుత్వ గృహ పథకాల ఉద్దేశం ఇల్లు లేని అర్హులైన పేద కుటుంబాలకు గృహ వసతి కల్పించడం. అయితే కేటాయింపుల్లో లబ్ధిదారుల ఎంపిక ఏ ప్రాతిపదికన జరిగింది? అర్హతలను అధికారులు ఎలా పరిశీలించారు? అన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

### రాజకీయ జోక్యంపై ఆరోపణలు

కొంతమంది అనర్హులకు రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో డబుల్ బెడ్‌రూం ఇళ్లు, గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లు కేటాయించారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

### జాబితా బహిర్గతం చేయాలని డిమాండ్

లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత కోసం అర్హత జాబితా, పరిశీలన వివరాలు, తుది కేటాయింపు ప్రక్రియను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. నిజంగా అర్హులైన నిరుపేదలకు ఇళ్లు దక్కాయా? అనర్హులు ఉంటే వారిని ఎలా ఎంపిక చేశారు? అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.నిరుపేదల సొంతింటి కల నెరవేరాలంటే.. కేటాయింపుల్లో పారదర్శకత, అర్హతలపై సమగ్ర పరిశీలన తప్పనిసరి. ఇప్పుడు అధికారుల వివరణ కోసం కాగజ్‌నగర్ ప్రజలు ఎదురుచూస్తున్నారు.





2 BHK Proposals (Apartments at Charigaon Road)
Kagaznagar Municipality

| Sl.No | Ward No. | Applicant Name | Father/Husband Name | Aadhar No. | L2 ID No. | Cell No. | Caste |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | Faiza Zuby | Md Mujeed Pasha | 623977591665 | 248086/3952142 | 9573747534 | Minority |
| 2 | 7 | Gogarla Amani | G.Vijay Kumar | 308589993172 | 248086/625048 | 9398050262 | SC |
| 3 | 7 | Erigirala Bharathi | Erigirala Santhosh | 704212803489 | 248086/558510 | 9701076154 | SC |
| 4 | 7 | Gogarla Vinodha | Gogarla Nagesh | 288498331120 | 248086/581513 | 8919213060 | SC |
| 5 | 15 | Kalluri Swarupa | Srinivas | 894205267841 | 248086/74569 | 8330425179 | BC-A |
| 6 | 17 | Mekarthi Sai Mounika | M Karthik | 256396090793 | 248086/4195536 | 931142340 | BC-D |
| 7 | 20 | Farzana Begum | Shaik Jaleel | 454111588944 | 248086/1271983 | 7993604600 | Minority |
| 8 | 21 | Dasari Mamatha | D Laxman | 266973801836 | 248086/556872 | 8341383636 | BC-B |
| 9 | 21 | Mittapalli Laxmi | M Jagadish | 784392255817 | 248086/270493 | 6302317260 | BC-B |
| 10 | 22 | Potula Soundarya | Potula Praveen | 471258934017 | 248086/1500694 | 8008486230 | BC |
| 11 | 23 | Bandi Vinaya | B Laxminarayana | 893640206572 | 248086/373571 | 9440088941 | BC-D |
| 12 | 23 | Vanamala Rajitha | Vanamala Eshwar | 830833196857 | 248086/583323 | 8333979683 | BC |
| 13 | 24 | Gujar Jyothi | G Hari Singh | 768686567797 | 248086/530180 | 9966831152 | BC |
| 14 | 27 | Akhtar Begum | MD Gouse | 229424129747 | 248086/321436 | 8096941093 | Minority |
| 15 | 28 | Manumanda Laxmi | M Rajesh | 582450015284 | 248086/3876095 | 9392598303 | SC |
| 16 | 29 | Nallagonda Usha Rani | N Satish Kumar | 309985773459 | 248086/1374798 | 9912972499 | BC |



## గురుకులంలో చదువుతో పాటు క్రీడల్లోనూ సత్తా

- రాష్ట్ర స్థాయి షూటింగ్ పోటీలకు గుడుగుండ్లపాలెం గురుకులం బాలికలు
- పది మంది విద్యార్థినుల ప్రతిభ
- ఆదర్శంగా నిలిచిన విజయం హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ ఉమాదేవి, ఉధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లితండ్రులు

**ప్రజా వాయిస్,సూర్యాపేట:** చదువుతో పాటు క్రీడల్లోనూ ఆడపిల్లలు తమ ప్రతిభను చాటగలరని గుడుగుండ్లపాలెం బీసీ గురుకులం విద్యార్థినులు నిరూపించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో నిర్వహించిన పాఠశాల క్రీడా సమాఖ్య రైఫిల్ షూటింగ్ పోటీల బాలికల విభాగంలో గురుకులానికి చెందిన పది మంది విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై సత్తా చాటారు. పదిహేడు సంవత్సరాల లోపు, పంతొమ్మిది సంవత్సరాల లోపు విభాగాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు.పదిహేడు సంవత్సరాల లోపు విభాగంలో తేజ, నిహారిక, హాసిని, ప్రణీత, నవ్య, గాయత్రి ఎంపికయ్యారు. పంతొమ్మిది సంవత్సరాల లోపు విభాగంలో ఆషిత, సహస్ర, నవ్యమంజలి, సౌమ్య రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.గురుకుల విద్యతో పాటు క్రీడల్లోనూ బాలికలకు అందుతున్న ప్రోత్సాహానికి ఈ విజయం నిదర్శనంగా నిలిచింది. తమ ప్రతిభతో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, ఏటీపీ కె.ఎస్. విజయం, డీడబ్ల్యూ ఇందిర, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రియదర్శిని, అరుణ, ఆరోగ్య పర్యవేక్షకురాలు ఆర్. శిరీష, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లి దండ్రులు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించి గురుకులానికి, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## గ్రామసభలో ప్రోటోకాల్‌కు తిలోదకాలు

- ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు దక్కని ప్రాధాన్యత
- కాకర్లపల్లిలో ప్రజాస్వామ్య స్ఫూర్తికి తూట్లు




**ప్రజా వాయిస్ మంథని** మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన గ్రామసభ తీరుతెన్నులు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రజాస్వామ్యానికి ప్రాథమిక వేదికైన గ్రామసభలో ప్రజలచే ఎన్నుకోబడిన ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు దక్కాల్సిన సముచిత గౌరవం, ప్రాధాన్యత లభించకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ వ్యవస్థలో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్, ప్రతి వార్డు సభ్యుడూ కీలకమైన ప్రజాప్రతినిధులే. అయితే సోమవారం జరిగిన గ్రామసభలో వీరికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం, వార్డు సభ్యుల సముచిత భాగస్వామ్యం లేకుండానే సభను నడిపించడం పంచాయతీ రాజ్ ప్రోటోకాల్ నిబంధనలను ఉల్లంఘించడమేనని స్థానికులు మండిపడుతున్నారు. తమ వార్డుల్లో ఉన్న తాగునీరు, డ్రైనేజీ, వీధిదీపాలు వంటి పౌర సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకెళ్లాల్సిన వార్డు సభ్యులనే పక్కనబెడితే ప్రజల గొంతుకను వేదికపై వినిపించేది ఎవరనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఏ ఒక్కరిపై విమర్శ కాదని, గ్రామ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల హక్కులను, గౌరవాన్ని పరిరక్షించాలన్నదే తమ ఉద్దేశమని గ్రామీణులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామసభల్లో ప్రోటోకాల్‌ను ఖచ్చితంగా అమలు చేస్తూ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సముచిత స్థానం కల్పించాలని కాకర్లపల్లి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## చేయూత పెన్షన్లపై క్షేత్రస్థాయి పరిశీలన

- నూతన దరఖాస్తుదారుల అర్హతలపై విచారణ
- మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి



ప్రజా వాయిస్, హాలియా: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ల పథకంలో భాగంగా హాలియా పురపాలక సంఘం పరిధిలో నూతనంగా దరఖాస్తు చేసుకున్న పెన్షన్‌దారుల ఎంక్వయిరీ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో హాలియా మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి పట్టణంలోని వివిధ వార్డుల్లో జరుగుతున్న ఎంక్వయిరీ ప్రక్రియను మంగళవారం పరిశీలించారు. అర్హత కలిగిన దరఖాస్తుదారులను గుర్తించేలా క్షేత్రస్థాయిలో పూర్తి వివరాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. కమిషనర్‌తో పాటు స్పెషల్ ఆఫీసర్లు మురళి, వెంకట్రాం రెడ్డి, సంబంధిత వార్డు ఆఫీసర్లు వివిధ వార్డుల్లో పర్యటిస్తూ నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి దరఖాస్తుదారుడికి పారదర్శకంగా ఎంక్వయిరీ ప్రక్రియ నిర్వహించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.



## మాణిక్ గూడలో కుడి కాలువ పనులపై విచారణకు డిమాండ్

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా మాణిక్‌గూడ గ్రామంలో కొమురం భీం ప్రాజెక్టు కుడి కాలువ మరమ్మతుల పనులపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని మాజీ ఎంపీ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టిఏజిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మీడియం బాపూరావు డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామంలో మరమ్మతు పనులను ప్రజా సంఘాల నాయకులతో కలిసి పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కాలువ మట్టి కొట్టుకుపోయి సీసీ రోడ్డు దెబ్బతిన్నట్లు తెలిపారు. పనుల నాణ్యత, ఖర్చులపై అధికారులు సమగ్రంగా పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి కాలువ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సి ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్, టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి నేర్పల్లి అశోక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు కె.రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్పేట్ - సలుగుపల్లి రహదారి అధ్వాన్నం

- రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు
- ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ హోరెత్తిన నినాదాలు



**ప్రజా వాయిస్, కౌటాల:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలంలో రహదారుల దుస్థితికి నిరసనగా విద్యార్థులు వినూత్న రీతిలో ఆందోళనకు దిగారు. మండల కేంద్రం నుండి సలుగుపల్లి వరకు వెళ్లే ప్రధాన రహదారి గత కొన్ని నెలలుగా పూర్తిగా గుంతలమయంగా మారిందని, తాము పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమని ఆరోపిస్తూ లోడుపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సోమవారం ఉదయం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో పాఠశాలకు వెళ్లేందుకు వచ్చిన 50 మందికి పైగా విద్యార్థులు, ఒక్కసారిగా రోడ్డు మధ్యలోనే కూర్చుండిపోయారు. దీంతో ఆ మార్గంలో వెళ్లే రెండు ఆటోలు, పలు ద్విచక్ర వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. విద్యార్థులు మాకు రోడ్డు కావాలి, ఎమ్మెల్యే డౌన్ డౌన్, అధికారులు డౌన్ డౌన్ ,అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో ఆ ప్రాంతం హోరెత్తింది.

### స్కూల్ కి వెళ్లాలంటేనే భయం-విద్యార్థుల ఆవేదన

ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. “పెంచికల్పేట్ నుండి సలుగుపల్లి రోడ్డులో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వర్షం వస్తే ఆ గుంతల్లో మోకాళ్ల లోతు నీరు నిలుస్తోంది. మేము యూనిఫాం వేసుకొని స్కూల్ కి వెళ్తే బురదలో పడిపోతున్నాం. ప్రతిరోజూ ఆటోలో వెళ్తుంటే గుంతల్లో పడి ఆటో బోల్తా కొడుతోంది. ఇప్పటికే ఇద్దరు విద్యార్థులకు గాయాలు కూడా అయ్యాయి. సాయంత్రం చీకటి పడితే ఆ రోడ్డులో నడవాలంటేనే భయం వేస్తోంది” అని ఆవేదన వ్యక్తం చేశారు.

### చదువుపై ప్రభావం

రోడ్డు బాగోలేకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు బడికి రావడం మానేశారని ఉపాధ్యాయులు తెలిపారు. ముఖ్యంగా బాలికలు ఈ రోడ్డులో నడవడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, తల్లిదండ్రులు కూడా పిల్లలను బడికి పంపడానికి భయపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. రోడ్డు సరిగా లేకపోవడంతో అత్యవసర సమయంలో 108, 102 వాహనాలు కూడా తమ గ్రామానికి రావడం లేదని గ్రామస్తులు వాపోయారు.

### అధికారుల నిర్లక్ష్యం

ఈ రోడ్డు సమస్యపై గత మూడు నెలలుగా ఎంపీడీఓ, ఆర్అండ్బీ అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఎవరూ పట్టించుకోలేదని విద్యార్థులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే నాయకులు వచ్చి హామీలు ఇచ్చి వెళ్తున్నారని, గెలిచిన తర్వాత తమ గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని వారు మండిపడ్డారు.

### హామీ వచ్చేవరకు ఆందోళన విరమించం

సంబంధిత అధికారులు లేదా ఎమ్మెల్యే స్వయంగా సంఘటనా స్థలానికి వచ్చి, వెంటనే రోడ్డు మరమ్మతులు చేపడతామని, కొత్త రోడ్డు మంజూరు చేస్తామని లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు తమ ధర్నాను విరమించేది లేదని విద్యా ర్థులు స్పష్టం చేశారు.విషయం తెలుసుకున్న స్థానిక తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు కూడా విద్యార్థులకు మద్దతుగా అక్కడికి చేరుకున్నారు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తాను

పెంచికల్పేట్ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించిన వీడియో చూశాను.చిన్న పిల్లలు చదువుకోవడానికి రోడ్డు లేక అలా రోడ్డుపై కూర్చోవడం చూస్తే చాలా బాధ వేసింది.నేను స్వయంగా ఆ రోడ్డుపై వెళ్లి చూశాను,అది రోడ్డు కాదు పూర్తిగా గుంతలమయంగా ఉంది. పిల్లలు చెప్పేది నిజం.విద్యార్థులకు నేను అండగా ఉంటాను. రానున్న రోజుల్లో ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో నేను స్వయంగా వెళ్లి ఈ రోడ్డు సమస్యపై దరఖాస్తు ఇస్తాను.అధికారులు స్పందించి వెంటనే పెంచికల్పేట్ – సలుగుపల్లి రోడ్డును మంజూరు చేయాలని కోరుతున్నాను.

## కాళేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన

- ఆదిముక్తేశ్వర స్వామివారికి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు
- గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

**ప్రజా వాయిస్, మహదేవపూర్:** శ్రీ ఆదిముక్తేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు కాళేశ్వరం వచ్చిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పీ సంకీర్త్, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆలయ చైర్మన్ మోహన్‌శర్మ, ధార్మిక సలహాదారు గోవింద హరి, అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం బాలాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకం నిర్వహించగా, మంత్రి దర్శించుకున్నారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించి, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పనులను సమన్వయంతో వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విజయలక్ష్మి , అశోక్‌కుమార్, అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్, ఉపాధిహామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతగాని తిరుమల, సింగిల్ విండో చైర్మన్ తిరుపతిరెడ్డి, దేవస్థానం ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.







## గ్రామంలో ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు

- గ్రామం అంతా వెలుగుమయం చేస్తా..
- మడ్గి సర్పంచ్ హర్షద్ జామా పటేల్..

**ప్రజా వాయిస్ జహీరాబాద్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండలం పరిధిలోని మడ్గి గ్రామంలో సర్పంచ్ హర్షద్ జామా పటేల్ మంగళవారం నాడు గ్రామంలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా గ్రామంలోని విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడీ లైట్లు అమర్చడంతో రాత్రివేళ గ్రామం మొత్తం వెలుగులతో నిండిపోయింది.గ్రామంలో చీకటి లేకుండా ప్రతి వీధి వెలుగులో ఉండాలనే ఉద్దేశంతో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. సాధారణ బల్బుల స్థానంలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలకు రాత్రివేళ సౌకర్యం కలగడంతో పాటు విద్యుత్ ఆదా అవుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సర్పంచ్ హర్షద్ జామా పటేల్ తెలిపారు..

## ప్రతి విద్యార్థి అమ్మ పేరుతో ఒక మొక్క నాటి సంరక్షించాలి

- పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం
- జనగాం సంపత్.మున్సిపల్ కమిషనర్.

**ప్రజా వాయిస్; ములుగు జిల్లా:**/ మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏక్ పెడ్ మాకే నాంపే కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పాఠశాలలో ‘అమ్మ పేరుతో ఒక చెట్టు’ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు మున్సిపల్ కమిషనర్ జనగాం సంపత్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జనగాం సంపత్ మాట్లాడుతూ..... పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకం ఎంతో అవసరమని అన్నారు. చెట్ల సంఖ్య పెరిగితే వాతావరణం'లో కాలుష్యం తగ్గి, పచ్చదనం పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.

### అమ్మ పేరుతో నాటిన ప్రతి మొక్కను బాధ్యతగా సంరక్షించాలి:

విద్యార్థులు అమ్మ పేరుతో నాటిన మొక్కలను కేవలం కార్యక్రమానికే పరిమితం చేయకుండా వాటి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాలని జనగాం సంపత్ సూచించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకుని సంరక్షిస్తే పాఠశాల ఆవరణతో పాటు పరిసర ప్రాంతాలు పచ్చదనంతో కళకళలాడుతాయని అన్నారు. కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, ఎండి హమీద్, మల్లయ్య, చంద్రమౌళి, సత్యం, రజిత, ఝాన్సీ రాణి, లావణిక, సంధ్య, పద్మజ, భాస్కర్ రెడ్డి, ప్రమీల, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





## పాఠశాల, అంగన్వాడీ, తహసీల్దార్ కార్యాలయాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**ప్రజా వాయిస్, కొత్తగూడ:**మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం కొత్తగూడ మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్.. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పెంపొందించేలా నాణ్యమైన బోధన అందించాలని 34 మంది ఉపాధ్యాయులకు సూచించారు. ఆంగ్ల భాషపై పట్టు సాధించేలా శిక్షణ ఇవ్వడంతో పాటు డిజిటల్, ఎఫ్ఎల్ఎన్ బోధనపై దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ‘మన అంగన్వాడీ–మన బాధ్యత’ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానికంగా లభించే పోషకాహార పదార్థాలతో ఆరోగ్యకరమైన వంటకాలను తయారు చేయించి, పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు సక్రమంగా అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించిన కలెక్టర్.. ధ్రువీకరణ పత్రాలను జాప్యం లేకుండా జారీ చేయాలని, ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల గ్రీవెన్స్‌లను పరిశీలించి, స్పందించని ఓటర్లను స్వయంగా కలిసి ఓటు ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు.ఈ పర్యటనలో ఇన్‌చార్జ్ డీఈఓ మందుల శ్రీరాములు, ఇన్‌చార్జ్ వెల్ఫేర్ అధికారి శిరీష, తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ అనురాధ, ఎంఈఓ లక్ష్మీనారాయణ, ఎస్ఐ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



## కాగజ్‌నగర్‌లో గణపతి నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన డీఐజీ, ఎస్పీ

**ప్రజా వాయిస్ కగజ్ నగర్** కాగజ్‌నగర్ పట్టణంలోని గణపతి నిమజ్జన ప్రదేశాన్ని కాళేశ్వరం జోన్–1 డీఐజీ అంబర్ కిషోర్ ఝా, జిల్లా ఎస్పీ నితికా పంత్ పరిశీలించారు. వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను వీరు పరిశీలించారు.నిమజ్జన రూట్ మ్యాప్స్, నిమజ్జన పాయింట్లు, ఆయా ప్రాంతాల నుంచి తరలించే వినాయక విగ్రహాల సంఖ్య వంటి వివరాలను పోలీస్ అధికారులు, సిబ్బంది నుంచి తెలుసుకున్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద బారికేడింగ్, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, క్రేన్లు, అత్యవసర సేవల ఏర్పాట్లను సమీక్షించారు.నిమజ్జన సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు సిద్ధం చేయాలని, వాహనాల రాకపోకలను సమర్థవంతంగా నియంత్రిస్తూ భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమన్వయంతో పనిచేయాలని, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని డీఐజీ అంబర్ కిషోర్ ఝా సూచించారు.




## జూనియర్ కళాశాల కు స్టేజి నిర్మాణం -విరాళం

### వేదిక నిర్మాణ దాత లయన్ చేసిన ఎడ్మ సుగుణ- సంజీవరెడ్డికృతజ్ఞతలు తెలిపిన కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి

**ప్రజా వాయిస్/జనగామ** జిల్లా బ్యూరో  మంగళవారం రోజున స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు మూడు లక్షల వ్యయంతో నిర్మించిన కళాశాల ప్రేయర్ స్టేజి ఓపెనింగ్ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్టేజి నిర్మాణ దాత ల యన్ ఏడ్మ సుగుణ సంజీవరెడ్డి  మరియు వారి అల్లుడు దయాకర్ రెడ్డి కుమారుడు శ్రీనివాస్  గవర్నర్ ఎల్ నరహరి, లయన్ సుధాకర్ రెడ్డి  వాసవి క్లబ్ వైస్ గవర్నర్ డి జి ఎల్ ఓ లయన్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పేద విద్యార్థులు చదువుకునే ఈ కళాశాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నటువంటి లయన్ క్లబ్ సభ్యులకు మరియు స్టేజి నిర్మాణ దాత హెడ్మా సుగుణ సంజీవరెడ్డి  కళాశాల అధ్యాపక బృందం సన్మానం చేయడం జరిగింది.కళాశాలకు వివిధ రకాల విరాళాలు ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని కళాశాల సీడీసీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు అన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరమని రీజినల్ చైర్మన్ జైన రమేష్, ప్రెసిడెంట్ రావుల రవి అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ చార్టర్ మెంబర్స్ పజ్జూరి గోపయ్య, పజ్జూరి జయహరి, పూర్వ జిల్లా గవర్నర్లు లయన్ కన్నా పరశురాములు డాక్టర్ లవ కుమార్ రెడ్డి, కదిరి రాజశేఖర్ రెడ్డి కోతాటి ఉప్పలయ్య చీరాల బాబు తొడుపునూరి వెంకటనారాయణ, రీజియన్ చైర్మన్ డాక్టర్ మాధంశెట్టి వరూధిని, వైస్ ప్రెసిడెంట్ కాపర్తి శ్రీనివాస్,దాతలు పబ్బ చంద్రశేఖర్, బుద్ధ రమేష్ చదలవాడ రాఘవేంద్ర, మరియు కళాశాల అధ్యాపక ఆధ్యాపకేతర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా నేర్నకంటి రామాంజనేయులు



**ప్రజా వాయిస్, పీఏపల్లి:** పీఏపల్లి మండలం తిరుమలగిరి ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్న నేర్నకంటి రామాంజనేయులు నల్లగొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులను అధికారులు అభినందించి, విద్యార్థులకు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజలు నడిచే రోడ్డుని కబ్జా చేసిన మాజీ ఎంపీపీ

- నిత్యం సామాన్య ప్రజలు నడిచే రోడ్డును తలకొండపల్లి మాజీ ఎంపీపీ కబ్జా చేసిందని గ్రామస్తులు ఆవేదన
- గ్రామ సర్పంచ్, అధికారులు సైతం ఎంపీపీ వత్తాసు
- సామాన్య ప్రజలకు న్యాయం జరిగిన...?



**ప్రజా వాయిస్ తలకొండపల్లి :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో తరచుగా ప్రజలు నరిచే దారిని సైతం విడవకుండా బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ కబ్జా చేశారని గ్రామస్తులు తెలిపారు. తన అనుచరులతో రాత్రికి రాత్రి అక్రమంగా సిమెంట్ పలకలు వేయడం జరిగిందని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రజలు నడిచే దారిని కబ్జా చేసింది అని గ్రామ సెక్రెటరీ, సర్పంచికి వినతి పత్రం ఇచ్చిన ఏమాత్రం పట్టించుకోవడంలేదని వినతి పత్రం ఇచ్చిన వ్యక్తులను బెదిరింపులకు పాల్పడుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన తిరుమణి రఘునందన్ తెలిపిన వివరాల ప్రకారం తనకు చెందిన ఇల్లు 3-48 సర్వే నెంబర్ :248 విస్తరణం 378 గజాల స్థలాన్ని ఉంటున్నారు. 20 ఏళ్లగా జంగారెడ్డి పల్లి లోని తన ఇంటి ముందువైపులా ఉన్న రోడ్డుని కబ్జా చేసి ఆ స్థలం నాదే అని అక్రమంగా సిమెంట్ పలకలు వేయడమే కాకుండా తనను సైతం బెదిరింపులకు పాల్పడుతుందని బాధితులు ఆ వేద న వ్యక్తం చేస్తున్నారు. అధికారుల చుట్టూ తిరిగిన ఏమాత్రం సామాన్య ప్రజలకు న్యాయం న్యాయం జరగడం లేదు..? అక్రమంగా చేసిన పలకలను తొలగించాలని గ్రామస్తులు ఎమ్మార్వో కి, ఎంపీడీవో కి,లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన ఏమాత్రం అధికారులు చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ కి అధికారులు ఎందుకు భయపడుతున్నారు గ్రామస్తులు అందరూ ఏకమై ఫిర్యాదులు ఇచ్చిన ఎందుకు పట్టించుకోవడం లేదని అధికారులపై హాగ్ర వ్యక్తం చేస్తున్నారు. 20 ఏళ్లుగా తరచుగా గ్రామస్తులు అదే రహదారిపై నడుచుకుంటూ వెళ్లేవారు అని లేవవుటులో కూడా క్లుప్తంగా రోడ్డు అని ఉన్న రహదారిని కబ్జా చేయడం గ్రామస్తులు మండిపడుతున్నారు. వెంటనే రహదారి కి వేసిన పలకలను తొలగించకపోతే ధర్నాకు సైతం కూసుంటామని గ్రామస్తులు వ్యక్తం చేశారు.

# దోమకొండ పంచాయతీ సమావేశంలో రసాభాస

- 15 ఆర్థిక సంఘం నిధుల ఖర్చుపై నిలదీత
- 19 లక్షల బిల్లుల చెల్లింపులపై ఆరోపణలు
- 16 ఆర్థిక సంఘం నిధుల కోసం అంచనాలు సిద్ధం చేయాలి
- సర్పంచి వార్డు సభ్యులకు వాగ్వాదం
- సభ్యులకు గౌరవం లేదు సమాచారం ఇవ్వడం లేదు




**ప్రజావాయిస్ (కామారెడ్డి జిల్లా ప్రతినిధి):** పాత తాలూకా కేంద్రం,దోమకొండ మండల కేంద్రం గ్రామపంచాయతీ నెలసరి సమావేశంలో లక్షల రూపాయల ఖర్చుల వ్యవహారంలో సర్పంచ్ వార్డు సభ్యులకు మధ్య వాగ్వాదం జరిగింది. మంగళవారం నెలసరి సమావేశం జరిగింది.గెలిచి పది నెలలు కావస్తున్న వార్డులలో అభివృద్ధి పనులు కావడం లేదని వార్డు సభ్యులు నిలదీశారు. వార్డు సభ్యులకు గౌరవం లేదని  కనీసం సమాచారం ఇవ్వడం లేదని, నిధులు దుర్వినియోగం చేస్తున్నారని వార్డు సభ్యులు సమావేశంలో నిలదీశారు. గత పాలకవర్గం చేపట్టిన పనుల బిల్లుల  15 లక్షల నిధుల చెల్లింపుల పై వివరాలు కావాలని సభ్యులు అడిగారు. మోటార్ల రిపేరుకు లక్ష 15 వేల రూపాయలు ఖర్చు చేయడాన్నీ నిలదీశారు. 15 లక్షల అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపులలో 2.25లక్షల రూపాయల పర్సెంటేజీలు తీసుకున్నారని సభ్యులు సర్పంచ్ ఉప సర్పంచ్ అధికారులను నిలదీశారు. సర్పంచ్ నరసయ్య  ఉప సర్పంచ్ శ్రీనివాస్‌లకు వాగ్వాదం జరిగింది. గత పాలకవర్గం చేపట్టిన  అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపులలో చెక్ పవర్ ఉన్న నేతలు, అధికారులు 2.25 లక్షల రూపాయల పర్సెంటేజీలు తీసుకున్నారని సమావేశంలో సభ్యులు ఆరోపించారు. గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అవసరం లేకున్నా పంచాయతీ కార్యాలయంలో లక్షలాది రూపాయలతో పనులు చేపట్టారని ఆ నిధులతో గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించవచ్చని సభ్యులు సూచించారు. అన్ని వార్డులలో పనులు జరగడం లేదని ,తీర్మానాలపై సంతకాలు తీసుకుంటున్నారని, కాని పనుల వివరాలు రాయడం లేదని తీర్మానాల రిజిస్టర్ లో స్పష్టంగా రాయకుంటే సంతకాలు చేయమని వార్డు సభ్యులు హెచ్చరించారు. గెలిచి పది నెలలు కావస్తున్న ఒక్క అభివృద్ధి పని జరగలేదని, ప్రజలు నిలదీస్తున్నారని  బిల్లుల మంజూరులో పర్సంటేజ్ తీసుకుంటున్నారని వార్డు సభ్యులు ఆరోపించారు. గ్రామపంచాయతీలో ఏం జరుగుతుందో సమాచారం ఇవ్వడం లేదని మాజీ ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలో ఒంటెద్దు పొగడలు, ఇష్టారాజ్యం సహించమని హెచ్చరించారు. పనుల వివరాలు రాయకుంటే తీర్మానాల బుక్కులో సంతకం చేయమని, పది నెలలుగా పనులు సరిగా జరగడం లేదని 16వ ఆర్థిక సంఘం నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వార్డు సభ్యులు సమావేశంలో నిలదీశారు. కొన్ని వార్డులపై కావాలని నిర్లక్ష్యం చేస్తున్నారని అభివృద్ధి పనులు సమస్యలు పరిష్కరించుకుంటే వార్డు ప్రజల చేత  గ్రామపంచాయతీ ముట్టడిస్తామని కొందరు వార్డు సభ్యులు హెచ్చరించారు. తమకు తెలవకుండా అభివృద్ధి వార్డులో పనులు చేయడం పట్ల కొందరు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు లెక్కలపై  వార్డు సభ్యులు సమావేశంలో నిలదీశారు. గత సమావేశాల తీర్మానాలు ఖర్చుల వివరాలు ఇవ్వాలని పదిమంది వార్డు సభ్యులు సమావేశంలో నిలదీశారు. దొంగ బిల్లులపై, అభివృద్ధి పనుల లెక్కలు సరిగా చూపకపోవడం పట్ల పర్సెంటేజీల వసూలు పట్ల  సభ్యులు గొడవ చేశారు. గత పాలకవర్గం చేపట్టిన కొన్ని పనులలో 19 లక్షల రూపాయల బిల్లుల మంజూరులో రెండున్నర లక్షల రూపాయల పర్సెంటేజీలు వసూలు చేసుకున్నారని సభ్యులు ఆరోపించారు.  చెక్ పవర్ ఉన్న  సభ్యులు అధికారులు పర్సంటేజీలు లేనిదే సంతకాలు పెట్టడం లేదని సభ్యులు ఆరోపించారు. బిల్లుల మంజూరులో , అభివృద్ధి పనుల చెల్లింపులలో వాటా కోసం డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. 16వ ఆర్థిక సంఘం నిధులు 80 లక్షల వరకు దోమకొండకు రావచ్చని అందుకు అభివృద్ధి పనులు మురికి కాలువలు కల్వర్టులు ఇతర అంచనాలను సిద్ధం చేయాలని సభ్యులు సర్పంచ్ కార్యదర్శులను అడిగారు. బోర్ల రిపేర్ల నిధులు దుర్వినియోగం జరిగిందని, దొంగ బిల్లులు సమర్పించారని సభ్యులు ఆరోపించారు.



## అచ్చంపేటలో దంచికొట్టిన భారీ వర్షం

- రైతుల మొఖంలో ఆనందం

**ప్రజా వాయిస్, అచ్చంపేట, సెప్టెంబర్ 22** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం దంచికొట్టింది. ఒక్కసారిగా మబ్బులు కమ్ముకుని, ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది.సుమారు గంటపాటు ఏకధాటిగా కురిసిన వర్షంతో పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.రోడ్లపైకి భారీగా వరద నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల రాకపోకలకు అంతరాయం కలిగింది.ముఖ్యంగా బస్టాండ్ ఏరియా, మార్కెట్ రోడ్డు, ప్రధాన కూడళ్లలో నీరు నిలిచిపోయింది. కాలనీల్లోని ఇళ్ల ముందు నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడ్డారు.గత కొన్ని రోజులుగా ఎండలు, ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు ఈ వర్షంతో వాతావరణం చల్లబడింది.చాలా రోజుల తర్వాత మంచి వర్షం పడడంతో రైతన్నల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.అచ్చంపేట మండలంలోని పలు గ్రామాల్లో వరి, పత్తి, కంది, మొక్కజొన్న పంటలు సాగుచేస్తున్న రైతులు ఈ వర్షం తమ పంటలకు ఎంతో మేలు చేస్తుందని అంటున్నారు.ఇటీవల కురిసిన వర్షాలు సరిపోక పంటలు వాడిపోతున్న తరుణంలో, ఇప్పుడు కురిసిన వర్షం పంటలకు జీవం పోసిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.భూగర్భ జలాలు కూడా పెరిగే అవకాశం ఉందని, రాబోయే రోజుల్లో ఇలాంటి వర్షాలు మరిన్ని కురిస్తే రైతులకు కలిసి వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఉప్పునుంతలలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి

- మూడు టిప్పర్లు సీజ్, ఐదుగురిపై కేసు

**ప్రజా వాయిస్, అచ్చంపేట, సెప్టెంబర్ 22:** అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలో అక్రమ ఇసుక రవాణాపై ఉప్పునుంతల పోలీసులు కొరడా ఝులిపించారు.ఈరోజు తెల్లవారుజామున ఉప్పునుంతల పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్లను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.రహస్య సమాచారం మేరకు పోలీసులు తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా, ఎలాంటి పర్మిట్లు, అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్లు పట్టుబడ్డాయి.వాహనాలను తనిఖీ చేయగా ఇసుక తరలింపుకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో పోలీసులు వెంటనే వాటిని సీజ్ చేసి స్టేషన్ కు తరలించారు.ఈ ఘటనకు సంబంధించి మూడు టిప్పర్ల డ్రైవర్లు మరియు యజమానులపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కేసులో సంబంధం ఉన్న వ్యక్తుల వివరాలను పోలీసులు వెల్లడించారు.1. శ్రీనివాసులు, లక్నారం గ్రామం, అచ్చంపేట మండలం.2. రామస్వామి, చెన్నారం గ్రామం, గోపాల్‌పేట మండలం.3. బాలరాజు, చంద్రకల్ గ్రామం.4. అంకె కృష్ణయ్య గౌడ్, చర్ల ఇటిక్యాల గ్రామం, తాడూరు మండలం.5. ఇటిక్యాల మల్లేష్, గడ్డంపల్లి గ్రామం, తెలకపల్లి మండలం.నిందితులను విచారించగా, గత కొంతకాలంగా రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడటంతో పాటు, పర్యావరణానికి హాని కలుగుతోందని పోలీసులు తెలిపారు.ఇలాంటి అక్రమ రవాణాను ఉపేక్షించేది లేదని, ఎవరు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఉప్పునుంతల ఎస్ఐ హెచ్చరించారు.రాబోయే రోజుల్లో కూడా ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తామని, అక్రమ ఇసుక రవాణాను అరికడతామని స్పష్టం చేశారు.అక్రమ ఇసుక రవాణా గురించి సమాచారం తెలిస్తే వెంటనే 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

- అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి న్యాయం చేయాలి
- జిల్లా కలెక్టర్  కు టీజేఏ నాయకుల వినతి




**ప్రజా వాయిస్ సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) నాయకులు కోరారు. ఈ మేరకు టీజేఏ జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ సార్, మరియు  రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరంపల్లి అశోక్ అధ్యక్షతన టీజేఏ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. సమాజం కోసం నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

### జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి...

టీజేఏ జిల్లా అధ్యక్షులు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మహ్మద్ సిద్దిక్ అహ్మద్ మాట్లాడుతూ జర్నలిస్టులు తమ వృత్తి బాధ్యతల్లో భాగంగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారని అన్నారు. ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలు జర్నలిస్టుల ద్వారా వెలుగులోకి వచ్చి పరిష్కారానికి నోచుకుంటున్నాయని తెలిపారు.అయితే జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులు, నివాస సమస్యలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల జాబితాను రూపొందించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.ఇండ్ల స్థలాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని, జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

### ప్రభుత్వం సానుకూలంగా    స్పందించాలి: ఖలీల్ సాబ్

టీజేఏ రాష్ట్ర కార్యదర్శి ఖలీల్ సాబ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం ప్రాధాన్యతతో పరిశీలించాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించే అంశంపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన చర్యలను చేపట్టడంతో పాటు, అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని కోరారు.వర్కింగ్ జర్నలిస్టులకు భరోసా కల్పించాలి.

### టీజేఏ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరంపల్లి అశోక్ మాట్లాడుతూ..

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను దశలవారీగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఇండ్ల స్థలాల సమస్య జర్నలిస్టుల కుటుంబాలకు సంబంధించిన ముఖ్యమైన అంశమని, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ నిబంధనల మేరకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో టీజేఏ  జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ముజహిద్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. మహిపాల్ రెడ్డి, ఎం. అశోక్ బాబు, కార్యవర్గ సభ్యులు ఆహేద్ పటేల్, ఎం. చంద్రారెడ్డి, రామకృష్ణ, కాళీలుద్దీన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

- సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం
- 25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయం
- జిల్లా అదనపు కలెక్టర్ పాండు, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి
- ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి ప్రథమ ప్రాధాన్యత
- భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులది
- మత్తు పదార్థాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.
- పటాన్చెరు ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రభుత్వ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు
- 100 మంది ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**పటాన్ చెరువు ప్రజా వాయిస్** నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని, భావి భారత పౌరులను తయారు చేయాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉందని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ పాండు అన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి అభినందనలు తెలిపారు.పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో మంగళవారం.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ పాఠశాల గురుపూజోత్సవ వేడుకలకు అదనపు కలెక్టర్ పాండు, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఒక విద్యార్థి ఉత్తమ పౌరుడుగా ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు ఉత్తమ భవిష్యత్తును అందిస్తారని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను.. ఉత్తమ బోధన చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ ను ప్రశంసించారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయడంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాత్ర అభినందనీయమని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ.. ప్రతి విద్యార్థిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ.. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల అభినందనలు తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఎటువంటి సమస్యలు ఉన్న స్వయంగా తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముందుంటారని కితాబుని ఇచ్చారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైతం ప్రోత్సాహకాలు అందించడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాల వినియోగం ఒక జటిల సమస్యగా మారిందని అన్నారు. పాఠశాల స్థాయి నుండి మత్తుమదార్థాలు వాడకం వల్ల కలిగే అనార్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని.. వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యను అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల భవనాలు తీర్చిదిద్దుతూ మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు..ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య మూలంగా.. అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి, ఉత్తమ గురువులను సన్మానించడం సంతోషకరంగా ఉందని తెలిపారు. అనంతరం పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృతంలో ప్రతి సంవత్సరం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. గురువులకు పాదాభివందనం పేరుతో తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమానికి మంత్రముగ్ధులైన ఎమ్మెల్యే జిఎంఆర్.. స్వయంగా 26వేల రూపాయల నగదు బహుమతి అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# రూ. 40 కోట్ల నిధులు.... నాసిరకం పనులు

- పరవేక్షించవలసిన అధికారుల జాడ ఏది...?
- గుత్తి దారులే అధికారులు
- వారి ఇష్టానుసారంగా సంగుపేట - పోచారం బీటీ రోడ్డు నిర్మాణం పనులు
- స్పందించకుంటే ప్రజాధనం దుర్వినియోగం

**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** 40 కోట్ల రూపాయలతో సుమారు 18 కిలోమీటర్లు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులను సైతం ప్రారంభించారు. కానీ పనులను పర్యవేక్షించవలసిన అధికారులు మాత్రం ఇప్పటివరకు దాదాపు మూడు నెలలైనా ఆ దరిదాపులో కూడా వెళ్లి చూడలేకపోతున్నారు. ఫలితంగా కాంట్రాక్టు దక్కించుకున్న సంస్థకు సంబంధించిన సిబ్బంది మాత్రమే అక్కడ ఉండి పనులు చేయిస్తున్నారు. రోడ్ల భవనాల శాఖ నిబంధన ప్రకారం బీటి రోడ్డు నిర్మాణం చేయాలంటే ముందుగా 40 ఎంఎం కంకర వేసి రోలింగ్ చేయాలి. దానిపైన 20mm కంకర వేయాలి, అనంతరం రోలింగ్ చేసిన తర్వాత బీటీ రోడ్డు వేయవలసి ఉంటుంది. కానీ కాంట్రాక్టర్ తన స్వలాభం కోసం సంగుపేట నుంచి ఇటిక్యాల వరకు ఎక్కడ కూడా 40 mm కంకర వాడినది లేదు. అంటే దీన్ని బట్టి ప్రభుత్వ నిధులు ఏ మేరకు సద్వినియోగం అవుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. 40 పైన 20 వేసి బీటీ రోడ్డు నిర్మాణం చేస్తే కనీసం 20 సంవత్సరాల వరకు రోడ్డు మరమ్మతులకు చేపట్టవలసిన పరిస్థితి రాదు అనేది రిటైర్డ్ అయిన ఇంజనీర్ల అభిప్రాయం. కానీ ప్రస్తుతం కాంట్రాక్టర్ 20 ఎంఎం కంకర లో డబ్లు ఎం ఎం కలిపి వేసుకుంటూ వెళ్ళిపోతున్నారు. దీంతో కనీసం బ్యాటీ రోడ్డు వేసిన పది సంవత్సరాల కూడా ఉండే పరిస్థితి లేదని ఓ ఇంజనీర్ అధికారి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 40 ఎం ఎం వేసిన తర్వాతనే 20ఎం ఎం డబ్లుఎం కలిపి వేస్తే నాణ్యతగా ఉంటుందని అధికారులు చెప్పుకొస్తున్నారు. కనీసం 40 వాడనప్పుడు అంతకన్నా తక్కువ మోతాదులో ఉన్న 20 ఎంఎం కంగారు కంటే పెద్ద సైజులో ఉన్న దాన్ని మాత్రమే వాడే అవకాశం ఉంటుందని టెండర్లలో పేర్కొన్నట్టు తెలుస్తుంది. కానీ అధికారులు పర్యవేక్షించకపోవడంతో ఇష్టానుసారంగా 20 ఎంఎం కంటే నాసిరకమైన కంకర ను వాడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. దానికి తోడు వెడల్పు 12 ఫీట్లు నుంచి 14 ఫీట్లు వేయాలి. ఎత్తు 40 ఎం ఎం ధి ఆరు ఇచ్చులు,20 ఎం ఎం ధి మరో ఆరు ఇచ్చులు వేసి రెండు నుంచి మూడు ఇంచుల మందంతో బీటీ రోడ్డు వేయాలి. కానీ మొత్తం కలిపి కనీసం 6 ఇంచుల ఎత్తుతో కూడా రోడ్డు వేయకపోవడంతో కనీసం ఐదు సంవత్సరాలు తిరగకుండానే శిథిలావస్థకు చేరే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఇంతప్ప పెద్ద ఎత్తున పనులు జరుగుతున్న అధికారులు పర్యవేక్షించకపోవడం పక్కన పెడితే రవాణా వ్యవస్థతోపాటు ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా ప్రజాప్రతినిదులు పర్యవేక్షించవలసి ఉంటుంది. కానీ ఈ రోడ్డు ఎన్ని గ్రామాలకు అయితే వస్తుందో ఏ ఒక్క సర్పంచ్ కూడా ప్రస్తుతం జరుగుతున్న పనులపై నోరు మెదపలేకపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సంగుపేట నుంచి పోచారం కు వెళ్లే రహదారి మనుమతి పనులను పర్యవేక్షించి కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# లైసెన్స్ ఉంటే ప్రాణాలు తీస్తారా..?

- సారాపై వేటా సరే... వైన్ షాపుల తనిఖీలేవి..?
- గుడుంబా తాగినోడు నూరేళ్లు... కల్తీ మద్యం తాగినోడు పాడెక్కే!
- రెండింటికీ పరిమితులుండాలి... నాటు సారా నియంత్రణతో పాటు మద్యం కల్తీపై చర్యలు చేపట్టాలి!
- మామూళ్ల మత్తులో అధికారులు ఉన్నారా..?
- నారాయణపురంలో మద్యంపై ప్రజావాయిస్ దినపత్రిక లో కథనం




**ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం:** నాటు సారాను నిరోధించేందుకు అధికారులు చూపిస్తున్న ఉత్సాహం... బెల్టు షాపుల్లో, మద్యం దుకాణాల్లో అమ్ముతున్న కల్తీ మద్యాన్ని అరికట్టడంలో ఎందుకు కనిపించడం లేదని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నాటు సారా తయారు చేసే వారిపై దాడులు చేస్తూ కేసులు నమోదు చేస్తున్న ఎక్సైజ్, పోలీసు అధికారులు... మద్యం వ్యాపారుల అక్రమాలపై మాత్రం కనీస దృష్టి సారించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం నాటు సారాకు లైసెన్స్ లేదని దాన్ని నిషేధించి, షాపుల్లో మద్యం అమ్మకాలకు లైసెన్సులు ఇచ్చింది. కానీ వ్యాపారులు తమ లాభాల కోసం మద్యం సీసాలలో నీళ్లు, రసాయనాలు కలిపి అడ్డగోలుగా కల్తీ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లైసెన్స్ ఉంటే కల్తీ మద్యం అమ్ముకోవచ్చని ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందా అని నిలదీస్తున్నారు.పాత రోజుల్లో నాటు సారా తాగిన వాళ్లు నూరేళ్ల పాటు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా యూబతికారని, కానీ నేడు ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి తెచ్చుకుని తాగేవారు 40 ఏళ్లకే కాలేయం దెబ్బతిని, ఆరోగ్య సమస్యలతో మధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత లేని, కల్తీ మద్యమే ఈ అకాల మరణాలకు కారణమని మండిపడుతున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో అక్రమంగా కల్తీ మద్యం విచ్చలవిడిగా విక్రయిస్తున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైన్ షాపులు, బెల్టు షాపు నిర్వాహకుల నుంచి నెలనెలా మామూళ్లు పుచ్చుకుంటూ అధికారులు పక్కకు తప్పుకుంటున్నారనే ప్రచారం మండలంలో ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.కేవలం నాటు సారా పట్టుకోవడమే కాకుండా, మండలంలోని మద్యం దుకాణాలపై, బెల్టు షాపులపై తక్షణమే దాడులు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మద్యం నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపి, కల్తీకి పాల్పడుతున్న వైన్ షాప్ యజమానులపై, వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నారాయణపురం మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



# మాదిగ ఉప సర్పంచ్ ఘటనపై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం

- ఉప సర్పంచ్ కు తగిన గౌరవం ఇవ్వడం లేదు
- రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నాలను ఖండించిన ఎమ్మార్పీఎస్
- ఘటనపై అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్
- వాస్తవాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- ఎమ్మార్పీఎస్ గజ్వేల్ ఆధ్వర్యంలో ఆందోళనకు హెచ్చరిక

**ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా** / గజ్వేల్ నియోజకవర్గం :సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం రాయవరం గ్రామంలో సోమవారం జరిగిన ఎరువులు, యూరియా దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ మాదిగ ఉప సర్పంచ్‌కు తగిన గౌరవం ఇవ్వకుండా అవమానించారని ఎమ్మార్పీఎస్ ఆరోపించింది. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజలచే ఎన్నికైన ప్రజాప్రతినిధి ఆత్మగౌరవానికి భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సరికాదని పేర్కొంది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, గ్రామ ప్రజలచే ఎన్నికైన మాదిగ ఉప సర్పంచ్‌ను రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నాలు చేయడం, ఆయనను అవమానించి ప్రజల్లో గౌరవాన్ని తగ్గించేలా వ్యవహరించడం తగదన్నారు. గ్రామ సర్పంచ్ గత కొంతకాలంగా కూడా ఉప సర్పంచ్‌కు తగిన గౌరవం ఇవ్వకుండా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి వ్యవహారశైలిని మార్చుకోవాలని కోరారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది. బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరింది. ఘటనకు సంబంధించిన వాస్తవాలు, చట్టపరమైన అంశాల ఆధారంగా ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టంలోని నిబంధనలు వర్తిస్తే, అందుకు అనుగుణంగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలచే ఎన్నికైన దళిత ప్రజాప్రతినిధుల ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్యలను సహించబోమని ఎమ్మార్పీఎస్ తెలిపింది. సంబంధిత అధికారులు స్పందించకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో, చట్టపరమైన మార్గాల్లో పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించింది. బాధిత ఉప సర్పంచ్‌కు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని ఎమ్మార్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గజ్వేల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల జల దోపిడిని అరికట్టాలి

- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య
- కాలువల ద్వారా స్థానిక చెరువులు నింపాలని డిమాండ్



**జూలూరుపాడు, ప్రజా వాయిస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ నీళ్లను కొత్తగూడెం జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు అందజేయాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య, సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం జూలూరుపాడు మండల పరిధిలోని వినోబా నగర్ ప్రాంతంలోని సీతారామ ప్రాజెక్టును మాస్ లైన్ పార్టీ ప్రతినిధి బృందం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో వేల ఎకరాల భూములు కోల్పోయి ప్రాజెక్టు నిర్మాణం జరిగితే, ఈ జిల్లాలోని రైతాంగానికి నీరు అందించకుండా, ఇతర ప్రాంతాలకు జలాలను తరలిస్తూ ఉమ్మడి జిల్లాలోని మంత్రులు జలదోపిడి చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతం నుంచి ఖమ్మం జిల్లాకు నీరు తరలిస్తున్నారని, ఇక్కడ రైతాంగానికి కూడా నీరు అందించేందుకు చర్యలు చేపట్టకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. గతంలో డిజైన్ చేసిన విధంగా రోల్లపాడు చెరువు నింపడం ద్వారా భద్రాద్రి జిల్లాతో పాటు, మహబూబాబాద్ జిల్లాకు కూడా తక్కువ ఖర్చుతో నీరందించే అవకాశం ఉన్నప్పటికీ, గతంలో అధికారంలో ఉన్నటిఆర్ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ చేసి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి చుక్క నీరును ఈ జిల్లా రైతాంగానికి అందించలేదని విమర్శించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మొదట నష్టపోతున్న ప్రాంతానికి నీరు అందించకుండా, మంత్రులు అధికార బలంతో ఇతర ప్రాంతాలకు నీరు తరలించేందుకు యుద్ధ ప్రాతిపదికన నిధులు కేటాయించి కాలువలు నిర్మించారని, పంటలు పండే వారికే మరో పంట పండేందుకు నీరు అందించి మంత్రులు తమ కుటిల బుద్ధిని చాటుకున్నారని అన్నారు. జిల్లాలోని ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు నీరు అందించేందుకు తక్షణమే సీతారామ ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న చెరువులకు నీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన పంట కాలువల తీయాలని వారు డిమాండ్ చేశారు. దీని ద్వారా సుజాత నగర్ ప్రాంతంలోని సింగభూపాలెం ప్రాజెక్టు కూడా నీరు చేరి పంటలు పండేందుకు అవకాశం ఉన్నదని వారన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు జిల్లాలో నష్టపోయిన రైతాంగం కోసం, జిల్లాకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు అందించేందుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి, ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ, అమర్లపూడి రాము, జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, భానోత్ ధర్మ, ఎస్ కే యాకుషావలి, కల్లూరి కిషోర్, బుర్ర వెంకన్న, లింగాల వీరభద్రం, తోటకూరి నరేష్, బైరు వెంకన్న, రాయల సిద్దుత దితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.70 కోట్లు ఖర్చు చేశాం

- ప్రభుత్వ విప్ విజయరమణ రావు
- విద్యా వ్యవస్థ బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- విద్యార్థుల భవిష్యత్‌కు అండగా తెలంగాణ అల్పాహార కార్యక్రమం



ప్రజా వాయిస్, సుల్తానాబాద్ :
విద్యా వ్యవస్థను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో హరే రామ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు ఉదయాన్నే వ్యవసాయ, ఇతర పనులకు వెళ్లిపోవడంతో విద్యార్థులకు ఉదయం అల్పాహారం విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించిన ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వారానికి ఆరు రోజుల పాటు ఇడ్లీ సాంబార్, పూరీ ఆలూ కుర్మా, దోస, ఉప్మా, మిల్లెట్ ఇడ్లీ సాంబార్, బోండా తదితర అల్పాహారంతో పాటు పాలు అందిస్తున్నట్లు తెలిపారు.పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇప్పటివరకు రూ.70 కోట్లు ఖర్చు చేసినట్లు విజయరమణ రావు తెలిపారు.పెద్దపల్లి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, ఇప్పటికే పిల్లర్ల నిర్మాణం పూర్తయిందన్నారు. ఏడాది కాలంలో పనులు పూర్తి చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం హాస్టళ్లను ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేసి సమాన విద్యకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. గర్రెపల్లి పాఠశాల విద్యార్థులు, గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు పాఠశాల ఆవరణలో ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# భక్తితో రండి.. రూ.10 వేల బహుమతి గెలుచుకోండి!

- డీజేలు లేకుండా నిమజ్జన ఊరేగింపునకు పోలీసుల పిలుపు
- సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది
- వికారాబాద్ సిఐ రఘుకుమార్ వెల్లడి

ప్రజావాయిస్/వికారాబాద్ బ్యూరో:
వికారాబాద్ పట్టణానికి ప్రత్యేకమైన సాంప్రదాయాలు, ఆచారాలు ఉన్నాయని, వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వికారాబాద్ సీఐ రఘు కుమార్ అన్నారు.ఇటీవల డీజేల వినియోగం పెరగడంతో కొందరు తమ తమ కాలనీల్లోనే గంటల తరబడి డీజేలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, అనంతరం నేరుగా నిమజ్జనానికి వెళ్లడం వల్ల పట్టణంలోని గంజ్‌లో ఉన్న హనుమాన్ దేవాలయం వద్దకు వచ్చి పూజలు నిర్వహించే సాంప్రదాయం దెబ్బతింటోందని తెలిపారు. దీంతో వినాయక ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు నిరుత్సాహానికి గురవుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు.ఈ నేపథ్యంలో వినాయక విగ్రహాల నిర్వాహకులందరూ రెండు గంటల్లోపు నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించి, ఊరేగింపుగా గంజ్‌లోని హనుమాన్ దేవాలయం వద్దకు చేరుకోవాలని సీఐ రఘు కుమార్ విజ్ఞప్తి చేశారు. అక్కడ పూజలు నిర్వహించి పట్టణ సాంప్రదాయానికి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.అదేవిధంగా డీజేలు లేకుండా, సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తరలివచ్చే వారికి పోలీసుల తరఫున రూ.10వేల ప్రథమ బహుమతి అందజేయనున్నట్లు ప్రకటించారు.వినాయక నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహిస్తూ పట్టణ సాంప్రదాయాన్ని కాపాడాలని సీఐ రఘు కుమార్ ప్రజలకు, ఉత్సవ నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు.

# తీర్థాల అభివృద్ధి, రహదారి పనులు వేగవంతం చేయాలి

- నూతన తీర్థాల వద్ద భక్తులకు మౌలిక వసతులు కల్పించాలి
- రీసర్వే పనులను గడువులోగా పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

ప్రజా వాయిస్, కాటారం:
పుష్కరాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదిత నూతన తీర్థాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాల కోసం చేపట్టాల్సిన రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సిరోంచ--కాటారం ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. సిరోంచ బ్రిడ్జి నుంచి ప్రధాన ఘాట్ వరకు 2 కిలోమీటర్లు, సరస్వతీ ఘాట్ నుంచి పక్షి తీర్థం వరకు 0.8 కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటు చేయనున్న ఐదు నూతన తీర్థాల ప్రతిపాదిత స్థలాలను పరిశీలించారు. భక్తులకు అవసరమైన మౌలిక వసతులు, రహదారి సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. ఆది ముక్తేశ్వర దేవాలయం నుంచి సరస్వతీ ఘాట్ వరకు భూసేకరణ పూర్తయిన శాశ్వత రహదారి నిర్మాణ స్థలాన్ని పరిశీలించి, పనులను ప్రణాళిక ప్రకారం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సిరోంచ బ్రిడ్జి సమీపంలోని వినాయక విగ్రహాల నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్.. భక్తులకు ఇబ్బందులు లేకుండా భద్రతా చర్యలు, మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం కన్నెపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల



రీసర్వే పనులను పరిశీలించి, పారదర్శకంగా, వేగవంతంగా గడువులోగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పర్యటనలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, మండల సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యలే ప్రధాన అజెండా

- తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ హెచ్-82 యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజావాయిస్/వికారాబాద్:
తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ హెచ్-82 యూనియన్ వికారాబాద్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కంపెనీ కార్యదర్శి కావలి వెంకటేష్, సంయుక్త కార్యదర్శి జమీల్, జిల్లా మాజీ కార్యదర్శి జైపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం ఈ ఎన్నికలు నిర్వహించారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా సి. శేఖర్, ఉపాధ్యక్షుడిగా డి. ఆంజనేయులు, కార్యదర్శిగా కె. రామ్ ఆంజనేయులు ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎం.డి. గులాం, ఎస్. సురేష్ కుమార్, కోశాధికారులుగా ఎం. మధుకర్ (జేఎల్‌ఎం), సి. లక్ష్మణ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం యూనియన్ తరఫున నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు.

## ప్రభుత్వ బడుల అభివృద్ధికి
# సర్కార్ బహుళ ప్రయోజనాలు

- కన్నాల, పోతారం గ్రామాల్లో విద్యార్థులకు యూనిఫారాలు, షూల పంపిణీ
- విద్యారంగ బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట
- సర్పంచులు గట్టయ్య యాదవ్, ఆదిత్య పటేల్





ప్రజా వాయిస్ మంథని
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, పోతారం గ్రామ సర్పంచ్ ఎడ్ల ఆదిత్య పటేల్ అన్నారు. మంగళవారం మంథని మండల పరిధిలోని కన్నాల, పోతారం గ్రామపంచాయతీల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత స్కూల్ యూనిఫారాలు, షూలను ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఘనంగా పంపిణీ చేశారు.

**కన్నాల పాఠశాలలో..**

కన్నాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూనిఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన 23 మంది విద్యార్థులకు, జడ్పీ పాఠశాలకు చెందిన 48 మంది విద్యార్థులకు సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ చేతుల మీదుగా యూనిఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షణీయమని, విద్యార్థులు ఈ అవకాశాలను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మంథని ఏపీఎం రమాదేవి, మహిళా గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, వీఓఏలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**పోతారంలో వైభవంగా పంపిణీ..**

మండలంలోని పోతారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సైతం విద్యార్థులకు ఉచిత యూనిఫారాలు, షూలను సర్పంచ్ ఎడ్ల ఆదిత్య పటేల్ హాజరై పంపిణీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం కార్పొరేట్ స్థాయికి దీటుగా సౌకర్యాలు కల్పిస్తోందని ఆయన కొనియాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి రూ20,000లు ఆర్థిక సహాయం అందజేత

ప్రజా వాయిస్/ఆత్మకూరు (ఎం):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ని మెయిన్ రోడ్డు పై బీటు కమ్మరిగా పనిచేస్తూ కొంతకాలంగా జీవనం కొనసాగిస్తున్న షోలంకి సుభాష్ ఇటీవల మృతి చెందారు. అతని కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. అంత్యక్రియలు కూడా నిర్వహించేందుకు ఆర్థికంగా లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులకు వాట్సప్ గ్రూపులో దయార్ద్ర హృదయులు ఎవరైనా తమకు తోచిన సహాయం చేయాలని కోరగా స్పందించిన దాతలు తోచినంత ఆర్థిక సాయం చేయడంతో వచ్చిన మొత్తం రూ.20,000/- ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా స్పందించి ఆర్థిక సహాయం అందజేసిన ప్రతి ఒక్కరికీ సుభాష్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ పట్టణ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు ఉగ్గె నరేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నోముల యాదగిరి,ఎస్సీ సెల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గట్టు రాజు,13వ వార్డు సభ్యులు రాగటి మత్స్యగిరి,బూత్ ఏజెంట్లు ఎండీ మజీద్,తవిటి రాజు,గట్టు శేఖర్,కదిరే దశరథ తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగు దిశలో ప్రభుత్వ భూములు!?

**సమగ్ర సర్వే లేక అన్యక్రాంతం అవుతున్న వైనం?**
**ఇప్పటికే ఆంధ్రవాసుల చేతుల్లో వందల ఎకరాలు?**
**ప్రభుత్వాలు మారిన ఎస్సీ ఎస్టీ ప్రజల రాతలు మారని పరిస్థితి!**
**కార్యాలయాలు చుట్టూ తిరిగిన పేదలకు అందని హక్కు పత్రాలు?**
**సమస్యకు పరిష్కారం ఎప్పుడూటూ ఎదురు చూస్తున్నా బాధ్యులు**

ప్రజా వాయిస్ అశ్వారావుపేట
తెలంగాణ రాష్ట్రంలో గత రెండు వేరు వేరు ప్రభుత్వాలు అధికారంలో వచ్చినప్పటికీ నేటికీ భూమి హక్కులపై ఎస్సీ ఎస్టీ ప్రజలకు అధికారం రాలేదని చెప్పుకోవచ్చు. ఏ ప్రజా ప్రతినిధి వచ్చిన అధికారంలోనికి రాగానే తమ సమస్యను పరిష్కారం చేస్తామని హామీలు ఇవ్వటమే తప్ప నెరవేర్చిన దాఖలాలు లేవని తెలుస్తుంది. 1977 సంవత్సరంలో కొందరు గిరిజనులకు మరియు హరిజనలకు ఫైనల్ పట్టాలు మంజూరు చేశారే తప్ప శాశ్వత పరిష్కారాలు చూపని ప్రభుత్వాలు అంటూ నేటికీ విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని ప్రభుత్వం భూములైన 1228, 104, 108, 1134, 911 . వంటి సర్వే నెంబర్లు వేల ఎకరాలు ప్రభుత్వం భూములు కలిగి ఉండటం 1977 సంవత్సరంలో కొందరు హరిజనులకు మరియు గిరిజనులకు ఎస్సైన్మెంట్ పట్టాలు మంజూరు చేసిన విషయం అందరికీ తెలిసిందే! ఇటువంటి సర్వే నెంబర్ల ప్రదేశంలోనే ప్రైవేటు భూములు కలిగి ఉండటంతో కొందరు బడా భూస్వాములు అట్టి ప్రభుత్వ భూముల ను ప్రైవేటు భూముల సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని కొనసాగించుకొని యదేచ్ఛగా అనుభవిస్తున్నారు. అంతేకాకుండా ఇటువంటి కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు



సైతం సహకరించటం గమనర్హం

**సరిహద్దు ప్రాంతం కావడంతో ఆంధ్ర భూస్వాముల చేతుల్లో తెలంగాణ భూములు**

తెలంగాణకి అతి సమీపంలో ఆంధ్ర సరిహద్దు కలిగి ఉండటంతో బడ భూస్వాములకు కలిసొచ్చిన వరంగా మారింది. ఎకరం భూమి లక్ష రెండు లక్షల రూపాయల మేరకు భూములను కొనుగోలు చేసి హక్కు పత్రాలను పొందటం కోసమెరుపు. ఏళ్ల తరబడి తెలంగాణలో నివసిస్తున్న ఎస్సీ ఎస్టీ నిరుపేద కుటుంబాలకు నేటికీ కూడా ఎసైన్మెంట్ భూములపై హక్కు పత్రాలు మంజూరు కాకపోవడం తెలంగాణ ప్రజలు చేసుకున్న దురదృష్టకరంగా మారింది. నాయకత్వాలు మారి ప్రభుత్వాలు మారుతున్న తెలంగాణ వాసుల రాతలు మాత్రం మారలేదని తెలుస్తుంది.

**కార్యాలయాలు చుట్టూ తిరిగిన పేదలకు అందని హక్కు పత్రాలు**

గత కొన్ని సంవత్సరాలు అనగా 1977 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం కొందరికి మాత్రమే ఎస్సీ ఎస్టీ పట్టాలు మంజూరు చేసి హక్కు పత్రాలను అందించింది. కానీ నాడు కుటుంబ సభ్యుల్లో ఒక్కరికి కేవలం 5 ఎకరాల మాత్రమే ఎసైన్మెంట్ చేసినప్పటికీ తరతరాలుగా అట్టి భూమి కుషించి కేవలం కుటుంబానికి ఆరేకరం నుండి ఎకరం మేరకే సేద్యం చేసుకునే సందర్భాలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా కొన్ని కుటుంబాలలో ఆర్థిక ఇబ్బందులకు గురై కౌలు రూపాల్లో వాటిని



వేరే వ్యక్తికి సేద్యం చేసుకునే విధంగా ఒప్పంద పత్రాలను కుదుర్చుకుని తిరిగి వారి వద్దే దినసరి కూలిగా మారే పరిస్థితి కనిపిస్తుంది.

**భూ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న అభాగ్యులు**

తరతరాలుగా వస్తున్న భూములపై నేటికీ హక్కు పత్రాలు లేకపోయినప్పటికీ కుటుంబ సభ్యుల్లో ఒకరు రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేసిన కనికరించే పరిస్థితి లేకుండా పోయింది కొత్త చట్టాలు వింతచిక్కులు అన్న మాదిరిగా కార్యాలయంలోని సిబ్బంది కొరత లేక భూభారతి పోస్టల్ సమస్య తెలియదు. కానీ నేటికీ భూములపై హక్కులను పొందే మార్గదర్శకాలు మాత్రం కనిపించవు. ఏది ఏమైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలో ఉన్న రెవెన్యూ కార్యాలయంలో ప్రభుత్వ భూములు కేవలం బడా భూస్వాములకు అదే విధంగా ఆంధ్ర వాసులకు మాత్రమే ఎలాంటి నిబంధనలను వర్తించవని తెలంగాణ వాసులకు అన్ని చుక్కలే కనిపిస్తాయి అన్నది నగ్నసత్యమని ప్రజానీకం తీవ్రంగా విమర్శిస్తుంది ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి ఇటువంటి విధి విధానాలపై తక్షణమే స్పందించాలంటూ అశ్వారావుపేట ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

ప్రజా వాయిస్ లక్షెట్టిపేట / మంచిర్యాల జిల్లా కేంద్రంలో వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎస్సై గోపతి సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పోలీస్ స్టేషన్ ముందు రాష్ట్ర రహదారిపై పోలీస్ సిబ్బంది వాహనాల తనికి చేస్తున్న సమయంలో మంచిర్యాల వైపు నుంచి లక్షెట్టిపేట వైపు వస్తున్న డీసీఎం వ్యాన్ ని తనిఖీ చేయగా అందులో 34 క్వింటాళ్ల రేషన్ బియ్యం కలిగి ఉండడంతో వ్యాన్ తో పాటు రేషన్ బియ్యాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.




అక్రమంగా తీసుకువచ్చిన కోట సత్తయ్య, మధుకర్ ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేశామన్నారు. పట్టుకున్న రేషన్ బియ్యం విలువ సుమారు రూ. 68 వేల విలువ ఉంటుందని తెలిపారు.




# జూరాల ప్రాజెక్టు నుంచి పంటలకు సాగునీరు విడుదల చెయ్యాలి

### సాగునీరు విడుదల చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం

### అక్రమ అరెస్టులను ఖండించాలి

### వనపర్తి సిపిఎం, రైతు సంఘం, జిల్లా నాయకులు

ప్రజా వాయిస్.. వనపర్తి
జూరాల ప్రాజెక్టు ద్వారా వానకాలం వరి ఇతర పంటలకు సాగునీరు విడుదలచేయాలని మంగళవారం చలో జూరాల కార్యక్రమం సందర్భంగా సిపిఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నందిమల్ల గ్రామం నుండి డ్యాం వరకు పాదయాత్ర నిర్వహించి డ్యాం దగ్గర రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిఎస్ గోపి, ఎం రాజు, జిల్లా నాయకులు =చీ రమేష్, ఎస్ రాజ్, అజయ్, కురుమూర్తి, కురుమూర్తి, రాఘవ మాట్లాడుతూ చలో జూరాల ప్రాజెక్టు కార్యక్రమానికి వస్తున్న సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములను బూత్ పోరు దగ్గర అక్రమంగా అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. జిల్లావ్యాప్తంగా సిపిఎం జిల్లా నాయకులు అక్రమంగా అరెస్టు చేయడం నియంతృత్వంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నారని వారన్నారు. వరి సాగుకు జూరాల ప్రాజెక్టు కు విడుదల చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం డ్యామ్ వైపు దూసుకుపోతున్న సిపిఎం, రైతు సంఘం నాయకులను బలవంతంగా అరెస్టు చేసి ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. అక్రమ అరెస్టులను ఖండించాలని ప్రజానీకానికి వారు పిలుపునిచ్చారు.



# జైపూర్ బాలికల పాఠశాలలో జిల్లా వైద్యాధికారి తనిఖీ

### విద్యార్థినుల ఆరోగ్యం, భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి

ప్రజా వాయిస్ /జైపూర్
మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో జైపూర్ లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది, నిత్యావసర సరుకుల నిల్వ గది, తాగునీటి వసతులు, పరిసరాల పరిశుభ్రతను ఆయన నిశితంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, ప్రతిరోజూ అందుతున్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా బాలికల్లో రక్తహీనత సమస్యపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఈ సందర్భంగా జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడికి పలు కీలక సూచనలు చేశారు. ప్రతి విద్యార్థినికి ప్రతి వారం తప్పకుండా రక్తవృద్ధి మాత్రలు పంపిణీ చేయాలని, రక్తహీనత లేని భారత్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, బాలికల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పాఠశాల ప్రత్యేక అధికారికి సూచిస్తూ, వంటగదిలో అత్యుత్తమ పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని, ఆహార భద్రత విషయంలో ఎక్కడా రాజీపడవద్దని తెలిపారు. యుక్తవయసులో ఉన్న బాలికలకు రక్తాన్ని పెంచే పోషకాలు ఎక్కువగా ఉండే బలమైన, సమతుల్య ఆహారాన్ని అందించాలని స్పష్టం చేశారు. బాలికల ఆరోగ్యం, పోషకాహార మెరుగుదల కోసం వైద్య శాఖ, విద్యా శాఖ అధికారుల మధ్య సమన్వయం ఎంతో అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, జైపూర్ ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ముస్తఫా, డాక్టర్ రాము, బాలల ఆరోగ్య పథకం వైద్యురాలు డాక్టర్ రంజిత, పాఠశాల ప్రత్యేక అధికారి ఫణి బాల, ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహా అన్నదానాలతో భక్తిభావం

### భవానీనగర్, మై హోమ్ ఎస్టేట్‌లో ఘనంగా కార్యక్రమాలు

### భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు

### విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మై హోమ్‌లోనూ అన్నదానం

ప్రజా వాయిస్,కోదాడ:
పట్టణంలో మంగళవారం భక్తిభావం వెల్లివిరిసింది. భవానీనగర్‌లో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా, మై హోమ్ ఎస్టేట్‌లో విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అన్నదానం చేపట్టారు. రెండు కార్యక్రమాలకు భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదం స్వీకరించారు.

**భవానీనగర్‌లో మహా అన్నదానం**

భవానీనగర్‌లో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం భక్తులు, స్థానికులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం మహోన్నతమైన సేవ అని పేర్కొన్నారు. సేవా



కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. భక్తి కార్యక్రమాలతోపాటు ప్రజోపయోగ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ముంద్రా రామారావు, ధరావత్ హాజీ నాయక్, చెరుకూరి ప్రభాకర్‌రావు, ఇర్ల రోజా రమణి, నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి బాడిశ రామారావు, విగ్రహదాత తుములూరి సీతారామరాజు, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, సుదర్శన్‌రెడ్డి, బ్రహ్మారెడ్డి, టి.నాగేశ్వరరావు, మహేశ్వర్‌రెడ్డి, లచ్చిరెడ్డి, డీసీ వెంకటరెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**మై హోమ్‌లోనూ అన్నదానం**

మై హోమ్ ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం అన్నదాన



కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంలో భక్తులు, ఎస్టేట్ సిబ్బంది పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో మై హోమ్ ఎస్టేట్ వైస్ చైర్మన్ వినోద్‌రావు, జీఎం రాజశేఖర్, మాజీ ఎడమ కాలువ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కందుల కోటేశ్వరరావు, పీఎస్‌టీ మేనేజర్ లక్ష్మారెడ్డి, ఎస్టేట్ మేనేజర్ విష్ణువర్ధన్‌రావు, అశోక్, ఎనేపల్లి శ్రీనివాసరావు, కొండలరావు, బాలు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు



# విద్య, ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారమే ఎస్టియూ లక్ష్యం

### ఎస్టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి సుధాకరా చారి

ప్రజా వాయిస్ తొర్రూర్...
తొర్రూరు: విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్టియూ టీఎస్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి సుధాకరా చారి అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టియూ టీఎస్ ) 80వ వసంతోత్సవాలను ఈనెల 27న హైదరాబాద్ నాగోలులోని శుభం కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హరిపిరాల హైస్కూల్ తో పాటు పలు పాఠశాలల్లో సంఘం ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్టీయూ సంఘం 1947లో స్థాపించబడిందని, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం మరియు విద్యాభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. ఉపాధ్యాయుల వేతనాలు, పదోన్నతలు, సేవా భద్రత వంటి అంశాలపై అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. విద్యారంగంలో వచ్చిన అనేక మార్పులు, సంస్కరణలో ఎస్టియూ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఉద్యోగులకు 317 జీవో తో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ను రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలు, 6 డిఏలు ప్రభుత్వం నేటికీ విడుదల చేయకపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులకు మెరుగైన పిఆర్సిని అందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బకాయిల కోసం వెంటనే 20 వేల కోట్లు మంజూరు చేయాలని, ఆరోగ్య కార్డులను పూర్తిస్థాయిలో అమలు పరచడం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈనెల 27న జరిగే రాష్ట్రస్థాయి 8వ వసంత ఉత్సవాలకు జిల్లా నుండి ఎస్టియూ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, సంఘ శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎస్టియూ దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీజీహెచ్ఎం బి.వెంకటేశ్వరరావు, ఎస్టియూ జిల్లా కార్యదర్శి బి. సంపత్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు జి.యాకయ్య,ఉపాధ్యాయులు మధుకర్ రెడ్డి, రాజేశ్వర్, కుమార్, శంకర్, రవీందర్, రాజు, కోటేశ్వర్, రవి, రమేష్, అనురాధ, సరిత, లత, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.




# యూపీఐ చెల్లింపులపై టాక్స్ దోపిడీ సరికాదు

ప్రజా వాయిస్ తొర్రూర్...
బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అని తెచ్చిన జీఎస్టీ, యూపీఐ చెల్లింపుల మీద పన్ను ప్రజల పై భారం వేసిన, వేస్తున్న విధానాన్ని ఖండిస్తున్నామని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు .తొర్రూర్ బస్టాండ్ వద్ద నేడు నిరసన తెలియజేశారు.ఫోన్ పే గూగుల్ పే ద్వారా చెల్లింపు 2000 దాటితే సరికాదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నిరసన కార్యక్రమానికి పిలుపు నిచ్చినది. ఈసందర్భంగా రవి మాట్లాడుతు.. జీ స్ టీ పేరుతో ఇప్పటికే ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు. నేడు సాధారణ ప్రజలనందరిని యూపీఐ చెల్లింపులకు అలవాటు చేసి నేడు టాక్స్ వేసే యత్నం అత్యంత మోసపూరిత చర్య అని అన్నారు.అమెరికా, వీసా, మాస్టర్ కార్డ్ ల వత్తిడి మేరకు




కేంద్ర ప్రభుత్వం ఈ చర్యకు ఉపక్రమించిందని తమ లావాదేవీలకు ఇవి నష్టం తెస్తున్నాయని అమెరికా ఆగ్రహిస్తున్నదని భయంతో, దాని ప్రభావంతో మోడీ ప్రభుత్వం ఈ చర్యకు ఉపక్రమించిటం అన్యాయం అన్నారు.ఇది ప్రజావ్యతిరేక చర్య దీని పై ప్రజలు ఉద్యమబాట పట్టాలన్నారు.

అమెరికా ఒత్తిడికి లాగిపోయి కోట్లాదిమంది యూపీఐ వినియోగదారులపై కేంద్ర ప్రభుత్వం భారం వేసే విధానాలకు అన్ని వర్గాల ప్రజల పై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. దేశ ప్రజల కష్టశీ వచ్చిన డబ్బులను విదేశీ కంపెనీలకు అప్పచెప్పడం సరికాదన్నారు. దేశభక్తి స్వదేశీ విధానం అంటే మోడీ ప్రభుత్వం ట్రంప్ లొంగిపోవడం ఈ దేశ సార్వభౌమాధికారానికి గుద్దలు పెట్టు అని అన్నారు. మరిన్ని పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ నాయకులు ముంజంపల్లి వీరన్న, ఉడుగుల రాములు జక్కుల యాకయ్య ఇరుగు అనిల్ దొడ్డ కేశవులు బిక్షం వెంకన్న తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన రహదారులకు తక్షణ మరమ్మతులు చేపట్టాలి

### గుంతల రోడ్లతో భక్తులకు ప్రమాదం

### జరిగితే అధికారులే బాధ్యత వహించాలి

ప్రజా వాయిస్ బెల్లంపల్లి
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలో 23 బుధవారం గణేష్ నిమజ్జనానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారులపై ఉన్న గుంతలను తక్షణమే పూడ్చి మరమ్మతులు చేపట్టాలని బెల్లంపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బెల్లంపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీఎన్‌టీయూసీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి టీ. మణిరామ్ సింగ్, బెల్లంపల్లి మండల్ అధ్యక్షులు రామటెంకి హరి బాబు పాల్గొన్నారు. బెల్లంపల్లి రూరల్ మండలంతో పాటు బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో రేపు జరగనున్న గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమావేశంలో చర్చించారు. బెల్లంపల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల నుంచి




నిమజ్జనానికి తరలివచ్చే భక్తులకు రహదారుల పరిస్థితి ఇబ్బందికరంగా మారిందని నాయకులు పేర్కొన్నారు.ముఖ్యంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కన్నాల ఫ్లైఓవర్ నుంచి కాల్‌టెక్స్, శాంతిఖని ప్రాంతాల మీదుగా పోషమ్మగడ్డ చెరువు వరకు వెళ్లే రహదారులపై పెద్దఎత్తున గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ మార్గాల్లో గణేష్ విగ్రహాలను తీసుకెళ్లే వాహనాలతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో ప్రయాణించే అవకాశం ఉన్నందున ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.మున్సిపల్ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ వెంటనే స్పందించి నిమజ్జన మార్గాల్లోని గుంతలను పూడ్చి, రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిమజ్జనానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ప్రాణాపాయం కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు. రహదారుల దుస్థితి కారణంగా ఏదైనా ప్రమాదం జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా సంబంధిత అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి మండల అధ్యక్షుడు రామటెంకి హరిబాబు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి టీ. మణిరామ్ సింగ్, పట్టణ ఉపాధ్యక్షుడు బొల్లు మల్లయ్య, ఉపాధ్యక్షుడు గజ్జెల దుర్గయ్య, ఆర్. గంగాధర్ గౌడ్, జిల్లా టీఎన్‌టీయూసీ కార్యదర్శి జీవరత్నం, గోమాస వెంకటేష్, రాజన్న, గోనె నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ద్వారా మరోసారి చేయూత

**-ముగ్గురు చిన్నారుల కుటుంబానికి బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ అండ**

**-చింతల ఐలయ్య కుటుంబానికి రూ.46 వేల ఆర్థిక సహాయం**

**-బాధిత కుటుంబానికి చేయూత.. పిల్లలకు ఉచిత విద్య**

**-మానవ సేవే మాధవ సేవ.. బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సేవా కార్యక్రమం**

**-కష్టాల్లో ఉన్న కుటుంబానికి దాతల సహకారంతో సొసైటీ భరోసా**

**ప్రజా వాయిస్ /సెప్టెంబర్ 22**

మహు-బాద్ జిల్లా :పెద్దవంగర మండలం: గంట్లకుంట్ల గ్రామానికి చెందిన చింతల ఐలయ్య చిన్న వయసులోనే బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందడంతో, ముగ్గురు చిన్నపిల్లలతో ఉన్న ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఉపాధ్యక్షులు మైలపాక అంజి చొరవతో దాతల నుంచి సేకరించిన రూ.46 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు పసునూరి అరుణ్ గోపాల్ మాట్లాడుతూ సొసైటీపై నమ్మకంతో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బాధిత కుటుంబానికి సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. అలాగే సంవత్సరం పాటు ఇంటి కిరాణా అవసరాల కోసం నెలకు రూ.6 వేల చొప్పున సహాయం అందించేందుకు సొసైటీ ముందుకు వచ్చిందన్నారు. ముగ్గురు పిల్లలకు సొసైటీ మాజీ అధ్యక్షులు పెద్దపూడి ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మై రెడీమేడ్ స్కూల్‌లో ఉచిత విద్య అందించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చినా సొసైటీ కుటుంబ సభ్యుల్లా అండగా ఉంటుందని పసునూరి అరుణ్ గోపాల్ భరోసా ఇచ్చారు. ఇతరుల కష్టాల్లో పాలుపంచుకుని వారికి సహాయం చేయడం ద్వారా లభించే తృప్తి మరెక్కడా దొరకదని, "మానవ సేవే మాధవ సేవ" అనే భావనతో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు మమతారాణి, ఈసీ సభ్యులు రాపోలు వేణు, మాజీ అధ్యక్షులు రమేష్, ఎరుకలి రాజు, యాకమ్మ, శ్రీను తదితరులు.






## ప్రదీప్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు పందుల విజయ్**

**ప్రజా వాయిస్ తొర్రూర్....**

భారత రాజ్యాంగ నిర్మాణంలో అత్యంత కీలకమైన పాత్ర పోషించిన జాతీయ నాయకుడు. సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం మరియు రాజ్యాంగ హక్కుల కోసం కృషి చేసి దేశ ప్రజలకు దోహదం చేశాడు. ఇటీవలి కాలంలో అంబేద్కర్ పై అవమానపరిచే వివాదాస్పదమైన కల్పిత నాయకుడు అనే పుస్తకాన్ని హై కోర్టు నిషేధించినగా. అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి ఈ వివాదాస్పద పుస్తకాన్ని కలిగి ఉండడమే కాకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నడనీ తొర్రూరు పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ పుస్తకం యొక్క మూలం, కొనుగోలు, స్వాధీనం సంబంధించిన అంశాలపై చట్ట పరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంబేద్కర్ గారిని అవమానపరిచే, కించపరిచే తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంద యాకమల్లు, మంగళపల్లి నాగరాజు, మంగళపల్లి శ్రీకాంత్, గణపురం హరీష్,దంతలపల్లి మండల అధ్యక్షుడు సంతోష్, సోమారపు లింగన్న, ఎదునూరి శివ తదితరులు పాల్గొన్నారు.



## విప్లవ ప్రపంచానికి గద్దరన్న దిక్సూచి- జక్క గోపాల్

**సెప్టెంబర్ 25 న జరిగే ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహం ఆవిష్కరణ సభను విజయవంతం చేయండి**

**ప్రజా వాయిస్ అచ్చంపేట సెప్టెంబర్ 22**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని అమరవీరులు స్తూపం వద్ద ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహ ఆవిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సారథ్యంలో రాష్ట్ర మంత్రివర్యులైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, గద్దర్ కూతురు తెలంగాణ సంస్కృతిక సారథి డాక్టర్ వెన్నెల, జననాట్యం మండలి గద్దర్ సహచరుడు సంజీవ్, ప్రముఖ వక్తలు చేతుల మీదుగా ఈనెల 25 సెప్టెంబర్ 2026 శుక్రవారం రోజు నాడు విగ్రహాన్ని ఆవిష్కరణ జరుగుతుంది. గద్దర్ ప్రజల గురించి ఆలోచించే ప్రజా మనిషి, కవులు- కళాకారులు, మేధావులు రాజకీయ నేతలు, ఉద్యమకారులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు,అచ్చంపేట ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అమరవీరుల స్తూపం దగ్గర భారీ సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది విజయవంతం చేయగలరని కార్యక్రమంలో. గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ. కన్వీ నర్ జక్కగోపాల్, కో-కన్వీనర్ పాతుకుల శ్రీశైలం, జక్కబాలకిష్టయ్య,కాశన్న యాదవ్, వాకట్టి వినోద్ కుమార్, ఉల్పర శ్రీరాములు, పంబలి బాలయ్య, చెవ్వపండు,మహబూబ్ అలీ, భానుప్రసాద్,విజయ మోహన్ , శ్రీనివాస్, కాశీం, వీణ గౌస్, నగేష్. నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## 26న ముదిరాజ్ మహాసభకు భారీగా తరలిరావాలి

**ముదిరాజ్‌ల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం**

**బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలి**

**50 ఏళ్లు నిండిన ప్రతి ముదిరాజ్‌కు పెన్షన్ ఇవ్వాలి**

**బోయిని దేవరాజు ముదిరాజ్ సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు**



**ప్రజా వాయిస్; రాజన్న సిరిసిల్ల జిల్లా:/**

ముదిరాజ్‌ల హక్కుల సాధన కోసం ఈ నెల 26న నిర్వహించనున్న ముదిరాజ్ మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు బోయిని దేవరాజు ముదిరాజ్ పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుంచి ముదిరాజ్ సోదరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి ముదిరాజ్‌కు ప్రభుత్వం పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సముచిత ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ముదిరాజ్‌ల సంప్రదాయ వృత్తులు, జీవనోపాధికి ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలని అన్నారు. ముదిరాజ్‌ల హక్కుల సాధనకు ఐక్యతే ప్రధాన బలమని పేర్కొన్న బోయిని దేవరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చొక్కాల రాము, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చోపాడ్రి రామచంద్రం, గజ్జెల రాజు, వంకాయల కార్తీక్, బొజ్జ కనుకయ్య, వెంకటస్వామి, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల మానసిక ఎదుగుదలకు కృషి చేయాలి

**మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నర్సయ్య ,**

**ప్రజా వాయిస్ ఎల్లారెడ్డిపేట/ సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాటుచేసిన సమావేశంలో మంగళవారం పిల్లల మానసిక ఎదుగుదలకు కృషి చేయాలని మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య పిలుపునిచ్చారు పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక ఆధ్వర్యంలో గర్భవతులు బాలింతల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో నర్సయ్య మాట్లాడుతూ ఈ ప్రభుత్వం గర్భిణీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పాలు గుడ్లు, పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు అలాగే పుట్టిన పిల్లలకు బాలామృతం తో పాటు గుడ్లు అల్పాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు పేదరికంలో మగ్గుతున్న గర్భిణీ స్త్రీలు కానీ చిన్నపిల్లలు కానీ వారికి సరి అయిన రీతిలో పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు నలుగురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని పూర్తి చేశారు అలాగే ఇద్దరు పిల్లలకు అన్నప్రసాదన చేశారు ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్తయ్య, ఎస్ బి ఎం కన్సల్టెంట్ సురేష్ , ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు దొమ్మాటి రాజు, దివ్యభారతి , ఎస్కే సమాద్ ,అంగన్వాడి కార్యకర్తలు అనసూయ , మోతే లక్ష్మి , తాళ్లపల్లి రేణుక , పాల్గొన్నారు.

## గోదావరి పుష్కర ఘాట్లకు 9.21 కోట్లు మంజూరు

**నిధులు మంజూరు చేసిన సీఎంతో పాటు మంత్రి ఉత్తమ్‌కు ధన్యవాదాలు**

**కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**ప్రజా వాయిస్, కోరుట్ల:**




2027 గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గంలో నూతన ఘాట్ల నిర్మాణం, మరమ్మతుల కోసం 9.21 కోట్లు మంజూరైనట్లు కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. మంగళవారం జువ్వాడి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ వెలమ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఇన్?చార్జి జువ్వాడి నర్సింగరావు ప్రతిపాదన మేరకు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఈ నిధులు కేటాయించారని తెలిపారు. ఈ నిధులతో ఎర్దండి (3.30 కోట్లు), వాల్గొండ (2.28 కోట్లు) నూతన ఘాట్లతో పాటు వి.వి.రావుపేట (80.70 లక్షలు), కోమటి కొండాపూర్ (50 ల.), మొగిలిపేట (49 ల.), పకీర్ కొండాపూర్ (33 ల.), భర్తీపూర్ (31 ల.), పాత దామరాజుపల్లి (30 ల.), వేములకుర్తి (25 ల.), రత్నాలమడుగు (25 ల.), కొత్త దామరాజుపల్లి (22 ల.), ఓబులాపూర్ (18 ల.) ఘాట్లలో మరమ్మతులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, నాయకులు సరికెళ్ళ నరేష్, పత్తిపాక రాజు, శనిగరపు రాజయ్య, మల్లపు రాజేష్, మల్లపు ప్రవీణ్, చిట్యాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ నిర్మల్ జిల్లా మహిళా మోర్చా ఇన్‌చార్జిగా న్యాయవాది నల్లుల సంగీత

**పార్టీ బలోపేతానికి చేసిన కృషికి గుర్తింపు..**

**బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**

**ప్రజా వాయిస్ బెల్లంపల్లి**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన న్యాయవాది నల్లుల సంగీతను బీజేపీ నిర్మల్ జిల్లా మహిళా మోర్చా ఇన్‌చార్జిగా నియమించారు. పార్టీ బలోపేతానికి ఆమె చేసిన కృషిని గుర్తించిన పార్టీ పెద్దలు ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె నియామకంపై బెల్లంపల్లి న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది నల్లుల సంగీతను ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. నిర్మల్ జిల్లా మహిళా మోర్చా ఇన్‌చార్జిగా పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి మహిళలను పార్టీ కార్యక్రమాల్లో మరింతగా భాగస్వాములను చేయాలని న్యాయవాదులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్ మాసు సుధాకర్, ఎండి జుబేర్, ట్రెజరర్ ఉట్ల కుమార్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మద్దిబోయిన శ్రీనివాస్, కందుల సందీప్, జాడి రాజేష్, ఉమారాణి, మమత తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## 'రొంటాల' ఆధ్వర్యంలో గణపతి ప్రత్యేక పూజలు..

**ప్రజా వాయిస్, తిమ్మాపూర్ ( సెప్టెంబర్ 22 ):**



వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో గణనాథునికి దేవంపల్లి ప్యాక్స్ చైర్మన్ రొంటాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్లు నాగిశెట్టి రాజయ్య(మానకొండూర్), ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి (ఊటూరు), గంగుల రాంరెడ్డి (గట్టుదుద్దెనపల్లి), డైరెక్టర్లు వరహాల చారి, బాలగోని మల్లయ్య, వెల్మరెడ్డి సత్యనారాయణరెడ్డి, నల్లంగి అయిలయ్య, సంపత్, గోపు రాజు, కనకరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, నాయకులు మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామడుగు హరీష్, కనకం అశోక్, దూలం వీరస్వామి, బి.సునిల్, గొల్లెన కొమురయ్య, బుర్ర చంద్రాకర్, నల్ల సూర్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలల్లో డీడీ జాదవ్ అంబాజీ ఆకస్మిక తనిఖీలు

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల్లో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ మంగళవారం విస్తృతంగా పర్యటించి ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కంచన్‌పల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం, వసతి, భోజనం, విద్యా సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు. అనంతరం ముల్లగూడ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించి, హాజరు శాతం పెంచేందుకు తల్లిదండ్రులు, గ్రామస్థులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మహాగావ్ స్కూల్ కాంప్లెక్స్‌లో జైనూర్, మహాగావ్, కంచన్‌పల్లి పరిధిలోని ఉపాధ్యాయులతో సమావేశమై ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలపై సమీక్షించారు. స్కూల్ బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్ వంటి సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా పరిశీలించి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ ఏటీడీఓ శ్రీనివాస్, పీఎంఆర్సీ ఏసీఎంఓ పూర్కా ఉద్దవ్, మహాగావ్-జైనూర్-కంచన్‌పల్లి ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నౌగాం బస్తిలో 31 రకాల ప్రసాదాలతో వినాయకుడికి నైవేద్యం

**ప్రజా వాయిస్ కగజ్ నగర్**

కగజ్ నగర్ మండలం నౌగాం బస్తిలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సూర్య గణేష్ మండలి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడికి 31 రకాల వెరైటీ ప్రసాదాలను తయారు చేసి నైవేద్యంగా సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.వివిధ రకాల సంప్రదాయ పిండి వంటలు, మిఠాయిలు, తీపి పదార్థాలను భక్తులు సిద్ధం చేసి గణపతి విగ్రహం ముందు అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఒకే వేదికపై 31 రకాల ప్రసాదాలను ఏర్పాటు చేయడంతో స్థానికులు, భక్తులు ఆసక్తిగా వీక్షించారు.గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత కొనసాగాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలుగా ఉండాలని మండలి కోరుకుంది. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్య గణేష్ మండలి సభ్యులు, యువత, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మాలిని, మేడిపల్లిలో నెట్‌వర్క్ సమస్య పరిష్కారానికి బీఎస్ఎన్ఎల్ హామీ

**ప్రజా వాయిస్ సిర్పూర్ టి**

సిర్పూర్ నియోజకవర్గం కాగజ్‌నగర్, సిర్పూర్ మండలాల పరిధిలోని మాలిని, మేడిపల్లి గ్రామపంచాయతీల్లో నెట్‌వర్క్, సిగ్నల్ సమస్యపై ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి బి. ఆదిత హైదరాబాద్‌లో బీఎస్ఎన్ఎల్ స్టేట్ హెడ్ రత్నకుమార్‌ను, జియో అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఆయా గ్రామపంచాయతీల్లో మొబైల్ టవర్లు ఉన్నప్పటికీ సరైన సిగ్నల్ అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నెట్‌వర్క్ సరిగా పనిచేయకపోవడంతో ఫోన్ కాల్స్, ఇతర కమ్యూనికేషన్ సేవలకు అంతరాయం ఏర్పడుతోందని వివరించారు. సమస్యకు గల కారణాలను పరిశీలించి సాంకేతిక లోపాలను పరిష్కరిస్తామని, ఈ నెలాఖరులోపు అవసరమైన చర్యలు తీసుకుని గ్రామాల్లో నెట్‌వర్క్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూస్తామని బీఎస్ఎన్ఎల్ స్టేట్ హెడ్ రత్నకుమార్ హామీ ఇచ్చారు. బీఎస్ఎన్ఎల్ టవర్ వద్ద పనులు కూడా ప్రారంభమయ్యాయి.



## పరివర్తన ఏకాదశి సందర్భంగా భక్తి కార్యక్రమాలు

### శ్రీమద్భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణంతో ఆధ్యాత్మిక సందడి

**ప్రజా వాయిస్ బెల్లంపల్లి**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం లో త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామివారి దివ్య ఆశీస్సులతో వికాస తరంగిణి బెల్లంపల్లి టీమ్ ఆధ్వర్యంలో పరివర్తన ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. బెల్లంపల్లిలోని ఏఎంసీ వినాయక మండపం వద్ద భక్తిశ్రద్ధలతో శ్రీమద్భగవద్గీత పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవద్గీత శ్లోకాలను, విష్ణు సహస్రనామాలను భక్తితో పారాయణం చేశారు. ఆధ్యాత్మిక చింతన, భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో సనాతన ధర్మ విలువలు, ఆధ్యాత్మికతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రశాంతమైన భక్తిమయ వాతావరణంలో కొనసాగింది.

## ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడుగా దేవునూరి నరేష్ ఎన్నిక..

- నాకిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తాను
- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగాన్ని మండల స్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యం
- రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నరేష్
- శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**ప్రజా వాయిస్, శంకరపట్నం ( సెప్టెంబర్ 22 ):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ( గద్దపాక ) అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన దేవునూరి నరేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనకు బాధ్యతలు అప్పగించిన మానకొండూర్ శాసనసభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, టీపీసీసీ మెంబర్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల




కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి తిరుపతి, టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ సముద్రాల లక్ష్మణ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి కనకం విద్యాసాగర్, డీసీసీ వైస్ చైర్మన్ దుబ్బాసి కుమార్, జిల్లా కార్యదర్శి బొజ్జ చంద్రమౌళి లకు దేవునూరి నరేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తున్న తన సేవలను గుర్తించి ఈ కీలక బాధ్యతను అప్పగించిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తనకు అప్పగించిన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తానని, శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో ఎస్సీ సెల్ గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఎస్సీ విభాగాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తాన్నారు..

# అల్ఫోర్స్ ఇ-టెక్నో లో గణనాధునికి 108 రకాల ప్రసాదాలు..

- విఘ్నాలను తొలగించి విద్యను అందించే గణపయ్య
- ప్రతి సంవత్సరం నైవేద్యం సమర్పించడం మా పూర్వ జన్మ సుకృతం
- వేడుకల్లో పాల్గొన్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి

**ప్రజా వాయిస్, కరీంనగర్ ( సెప్టెంబర్ 22 ):** గణనాథుడు అంటే సకల బాధల నుండి విముక్తి కల్పించేవాడని మరియు విఘ్నాలను తొలగించి చక్కని విద్యను అందించేవాఢని ఉజ్వలమైన భవిష్యత్తును ప్రసాదించేవాడు గణనాథునని అల్ఫోర్స్ విద్యాసంస్థల అది నేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భగత్ నగర్ అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో



శ్రీ విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చివరి రోజులో భాగంగా శ్రీ మహాగణపతికి సుమారు 108 రకాల ప్రసాదాలతో మహా ప్రసాదాం సమర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమం చాలా విశిష్టమైనదని భక్తుల్లో నూతన ఉత్సాహాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గణనాథునికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. గణనాథునికి ఇష్టమైనటువంటి ఉండ్రాళ్ళు, మోధకాలు, గారెలు, పులిహోర, పెరుగన్నం, సిరా, పొంగలి, పాయాసం, గుడాలు, అటుకులు ం తదితర ప్రసాదాలను తయారు చేసి, అదే విధంగా పలు పండ్లు స్వామివారికి నైవేద్యంగా సమర్పించడం జరిగిందని వారు చెప్పారు. ఉత్సవాలలో భాగంగా వివిధ రకాల ప్రసాదాలు గణనాధునికి ఇష్టమైన ఫలహారాలను సమర్పించాలని మరియు ఉత్తమంగా ఎదిగాలన్నారు. వేడుకలలో భాగంగా స్వామి వారికి మహాహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## టూరిస్ట్ వీసాతో ఉద్యోగాల వేట వద్దు

- మలేషియా వెళ్లే భారతీయులకు భారత హైకమిషన్ కీలక హెచ్చరిక
- 30 రోజుల వీసా రహిత వెసులుబాటు పర్యాటకానికే పరిమితం
- ఏజెంట్ల మోసపూరిత మాటలు నమ్మి చిక్కుల్లో పడొద్దని సూచన

**ప్రజా వాయిస్ మలేషియా**

పర్యాటక వీసా లేదా వీసా రహిత వెసులుబాటు ద్వారా వెళ్లే భారతీయ పౌరులకు కౌలాలంపూర్ లోని 'హైకమిషన్ ఆఫ్ ఇండియా' అత్యంత కీలకమైన హెచ్చరిక జారీ చేసింది. టూరిస్ట్ వీసాలపై వచ్చి మలేషియాలో అక్రమంగా ఉద్యోగాలు చేయడానికి ప్రయత్నించవద్దని స్పష్టం చేసింది. ఇటీవలి కాలంలో 30 రోజుల ఉచిత వీసా వెసులుబాటును ఉపయోగించుకుని ఉపాధి కోసం మలేషియా చేరుకుంటున్న భారతీయుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు భారత హైకమిషన్ తెలిపింది. కేతుగాళ్లైన ఏజెంట్లు చెప్పే ఉద్యోగ ప్రకటనలు, అబద్ధపు హామీలను నమ్మి చాలామంది మోసపోతున్నారని పేర్కొంది. దీనివల్ల వీసా గడువు ముగిసినా అక్రమంగా ఉండాల్సి రావడం, స్థానిక పోలీసులచే నిర్బంధానికి గురికావడం, చట్టపరమైన చర్యలతో పాటు తీవ్ర ఆర్థిక, శారీరక దోపిడీని ఎదుర్కోవాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్లకు మలేషియా ప్రభుత్వం కల్పిస్తున్న 30 రోజుల ఉచిత వీసా సదుపాయం కేవలం పర్యాటకం మరియు సందర్శనాల కోసం మాత్రమే ఉద్దేశించినదని, దీని ద్వారా ఎలాంటి ఉద్యోగాలు చేయడం ఇమ్మిగ్రేషన్ నిబంధనల ప్రకారం తీవ్ర నేరమని హెచ్చరించింది. అలాగే నిజమైన పర్యాటకులు విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ సమస్యలు ఎదుర్కోకుండా ఉండేందుకు ప్రయాణానికి ముందే అన్ని రకాల సరైన పత్రాలను సిద్ధం చేసుకోవాలని హైకమిషన్ సూచించింది. ప్రయాణీకులు తమ వెంట తిరుగు ప్రయాణానికి సంబంధించిన కన్ఫర్మ్ విమాన టికెట్, హోటల్ బుకింగ్ ధ్రువీకరణ పత్రాలు, మలేషియా చేరుకోవడానికి మూడు రోజుల ముందు పూర్తి చేసిన మలేషియా డిజిటల్ అరైవల్ కార్డ్ ఆన్‌లైన్ సమర్పణ ప్రతి మరియు కనీసం 6 నెలల చెల్లుబాటు ఉన్న పాస్‌పోర్ట్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపింది.



High Commission of India
Kuala Lumpur

**Advisory for Indian Nationals Travelling to Malaysia**

There is a noticeable increase in Indian nationals arriving in Malaysia using the 30-day visa-free facility, to seek employment. The High Commission of India, Kuala Lumpur alerts Indian nationals travelling to Malaysia on tourist visas against taking up employment. Many Indian nationals are misled by unscrupulous agents with false job promises, leading to overstay, illegal status, exploitation, detention and legal action. This is a clear violation of immigration rules, as the visa-free entry facility which permits Indian passport holders to stay in Malaysia for up to 30 days is granted for tourism and social visits only.

Genuine tourists must carry valid and verifiable documentation such as confirmed return ticket, hotel booking, online submission of the Malaysia Digital Arrival Card (MDAC) three (3) days before the arrival date, and a passport with minimum 6-month validity, to avoid any immigration-related issues on arrival in Malaysia.

Once again, Indian nationals are strictly advised not to travel to Malaysia for work / employment purpose without work permit or visa with reference (VDR).

22nd September 2026

సరైన వర్క్ పర్మిట్ లేదా వీసా విత్ రిఫరెన్స్ లేకుండా ఉద్యోగం కోసం మలేషియా ప్రయాణం చేయకూడదని మరోసారి స్పష్టమైన ప్రకటన విడుదల చేసింది.

## గణేష్ శోభాయాత్ర, నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

- 244 విగ్రహాలకు ఆన్‌లైన్ నమోదు.. జియో ట్యాగింగ్
- పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు
- డీజేలకు అనుమతి లేదు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలి
- గజ్వేల్ సీఐ రవికుమార్

**ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :** గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు గజ్వేల్ పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టింది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని గజ్వేల్ సీఐ రవికుమార్ సూచించారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ మాట్లాడుతూ... గజ్వేల్‌లో మొత్తం 244 గణేష్ విగ్రహాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి జియో ట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. దీంతో ప్రతి గణేష్ మండపం, విగ్రహం ఏర్పాటు చేసిన ప్రాంతం, నిమజ్జనానికి సంబంధించిన వివరాలు పోలీసులకు ముందుగానే అందుబాటులో ఉంటాయని, శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మున్సిపల్, విద్యుత్, అగ్నిమాపక శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీలు, మండపాల నిర్వాహకులు, యువత, మతపెద్దలతో శాంతి సమావేశాలు నిర్వహించి ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించడంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. గణేష్ శోభాయాత్రల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని సీఐ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, అనుచిత, వివాదాస్పద పోస్టులు, వ్యాఖ్యలు చేయవద్దని సూచించారు. వదంతులు ప్రచారం చేయడం, ఇతరుల మనోభావాలను కించపరిచేలా వ్యవహరించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమాచారాన్ని ప్రచారం చేయడం వంటివి చేస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని తెలిపారు. నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, విగ్రహంతో పాటు కనీసం నలుగురు పెద్దలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. అనుమతి లేని ప్రాంతాల్లో నీటిలోకి దిగవద్దని, ఈత రాని వారు నీటిలోకి వెళ్లకూడదని, చిన్నారులను ఒంటరిగా నిమజ్జన ప్రాంతాలకు పంపవద్దని తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలని సూచించారు. వాహనాలపై పరిమితికి మించి ప్రయాణించకూడదని, వాహనాలపై నిలబడి వెళ్లరాదని, విద్యుత్ వైర్లు, లైటింగ్ ఏర్పాట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జన



ప్రాంతాల్లో తోపులాటకు పాల్పడకుండా క్రమశిక్షణ పాటించాలని కోరారు. మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొనడం, వాహనాలు నడపడం చేయరాదని స్పష్టం చేశారు. తప్పిపోయిన పిల్లలు, వృద్ధులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని పోలీస్ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ప్రజలు పరస్పరం సహకరించుకుంటూ మతసామరస్యాన్ని కాపాడాలని, భక్తి, శాంతి, సోదరభావంతో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని సీఐ రవికుమార్ కోరారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు.



# కార్మికులకు సేఫ్టీ మెటీరియల్, పనిముట్లు వెంటనే ఇవ్వాలి

**- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సివిల్ డిజికీ వినతిపత్రం అందజేత**

**ప్రజా వాయిస్ గోదావరిఖని**
సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు అవసరమైన పనిముట్లు, సేఫ్టీ మెటీరియల్‌ను తక్షణమే అందజేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఆర్‌జీ-1 ఏరియాలోని సివిల్ డిపార్ట్‌మెంట్ డీజీఎం వరప్రసాద్‌కు ఏఐటీయూసీ ఆర్‌జీ-1 బ్రాంచ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గనుల్లో, డిపార్ట్‌మెంట్లలో కార్మికులకు తగిన పనిముట్లు, రక్షణ పరికరాలు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల బొగ్గు ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడి, ఉత్పత్తి తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. సివిల్ డిపార్ట్‌మెంట్‌లో వెంటనే మ్యాన్‌పవర్ పెంచాలని, సేఫ్టీకి సంబంధించిన ఆధునిక పరికరాలను అందుబాటులో ఉంచాలని కోరారు. యాజమాన్యం స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అటికేటి రాజు, బొల్లి శ్రీనివాస్, మేకల లింగయ్య, దోరగండ్ల మల్లయ్య, ఏ.వి.ఎస్. ప్రకాష్, ఇగురపు రమేశ్, పూసాల మహేష్, సతీష్‌తో పాటు పలువురు కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# మాగ్రామంనుండి ఏకోడెవలప్మెంట్ కమిటీని నిర్మించాలి

**కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్ వసంత రమణయ్య**

**ప్రజా వాయిస్ కొత్తగూడ**
పచ్చని దట్టమైన అడవిలో ప్రసిద్ధ ప్రఖ్యాతిగాంచిన పర్యాటక క్షేత్రం భీముని జలపాతం అటవీ శాఖ గూడూరు రేంజ్ పరిధిలో ఉన్నటువంటి భీముని జలపాతం తాటివారి వేంపల్లి బీట్ కంపార్ట్ మెంట్ నెంబర్ 1027 లో ఉన్నందున భీముని పాదం జలపాతం కు సంబంధించిన ఏకో డెవలప్మెంట్ కమిటీని అన్ని విధాలుగా అర్హత కలిగిన మారుమూల ఆదివాసి గ్రామమైన తాటివారి వేంపల్లి జిపి నుండి ఎంపిక చేయాలని స్థానిక సర్పంచ్ తాటి వసంత రమణయ్య జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తాటి రుద్ర వర్మ దొర, గ్రామ యూత్ అధ్యక్షులు. గుంజేడు ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సోలం వెంకన్న, గ్రామ కమిటీ అధ్యక్షులుబీరబోయినతిరుమలేష్,జోగ సునీత, మండల కమిటీ మెంబర్ గ్రామ పెద్దలురాసూరిసూరయ్య, తదితరులు పాల్గొన్నారు



# దివ్యాంగ విద్యార్థులకు అన్నప్రసాదం వితరణ..

**- గణేష్ నవరాత్రుల సందర్భంగా గజముక ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం**

**- ఆకలితో ఉన్నవారి కడుపు నింపుతున్నారంటూ పలువురి అభినందనలు**

**ప్రజా వాయిస్, జమ్మికుంట ( సెప్టెంబర్ 22 ):**గణపతి నవరాత్రులు, వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆముదాలపల్లి గ్రామానికి చెందిన గజముక ఫ్రెండ్స్ యూత్ మంగళవారం జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్‌లోని శ్రీ సత్యసాయి సదన్ -- సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని దివ్యాంగ విద్యార్థులకు ఒక పూట భోజనంతో పాటు పండ్లు, స్వీట్స్, బిస్కెట్ ప్యాకెట్లను యూత్ సభ్యులు అందజేశారు. విద్యార్థులతో కొంత సమయం గడిపిన యూత్ సభ్యులు వారి పట్ల ఆప్యాయతను చూపించారు. ఈ సందర్భంగా గజముక ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మాట్లాడుతూ అన్నదానం అంటే ఆకలిగా ఉన్నవారి కడుపు నింపడం. అవసరంలో ఉన్నవారికి మనకు తోచినంత సహాయం చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుంది. ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం మాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, పండుగ వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా ఆకలితో ఉన్నవారికి, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవాలనే మంచి ఆలోచనతో ముందుకు సాగుతున్న గజముక ఫ్రెండ్స్ యూత్ సభ్యులను పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపుబుచ్చి రాములు, స్పెషల్ టీచర్లు బుర్కపల్లి కోమలత, సూత్రపు శాంత, మానస, క్యాతం హైమావతి తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో లో గణనాధునికి 108 రకాల ప్రసాదాలు..

**- విఘ్నాలను తొలగించి విద్యను అందించే గణపయ్య**

**- ప్రతి సంవత్సరం నైవేద్యం సమర్పించడం మా పూర్వ జన్మ సుకృతం**

**- వేడుకల్లో పాల్గొన్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా, వి. నరేందర్ రెడ్డి**

**ప్రజా వాయిస్, కరీంనగర్ ( సెప్టెంబర్ 22 ):**
గణనాథుడు అంటే సకల బాధల నుండి విముక్తి కల్పించేవాడని మరియు విఘ్నాలను తొలగించి చక్కని విద్యను అందించేవాధని ఉజ్వలమైన భవిష్యత్తును ప్రసాదించేవాడు గణనాథునని అల్ఫోర్స్ విద్యాసంస్థల అది నేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భగత్ నగర్ అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో శ్రీ విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చివరి రోజులో భాగంగా శ్రీ మహాగణపతికి సుమారు 108 రకాల ప్రసాదాలతో మహా ప్రసాదాం సమర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమం చాలా విశిష్టమైనదని భక్తుల్లో నూతన ఉత్సాహాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గణనాథునికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. గణనాథునికి ఇష్టమైనటువంటి ఉండ్రాళ్ళు, మోధకాలు, గారెలు, పులిహోర, పెరుగన్నం, సిరా, పొంగలి, పాయాసం, గుడాలు, అటుకులు ఒ తదితర ప్రసాదాలను తయారు చేసి, అదే విధంగా పలు పండ్లు స్వామివారికి నైవేద్యంగా సమర్పించడం జరిగిందని వారు చెప్పారు. ఉత్సవాలలో భాగంగా వివిధ రకాల ప్రసాదాలు గణనాథునికి ఇష్టమైన ఫలహారాలను సమర్పించాలని మరియు ఉత్తమంగా ఎదిగాలన్నారు. వేడుకలలో భాగంగా స్వామి వారికి మహాహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# భక్తిశ్రద్ధలతో అన్న ప్రసాద వితరణ

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న వల్మిడి గౌడ కుల పెద్దలు, కమిటీ సభ్యులు**

**దాతలు, గౌడ కుల సభ్యుల సహకారంతో విజయవంతంగా కార్యక్రమం**

**దాతలకు, సహకరించిన సభ్యులకు గౌడ యూవసేన కమిటీ కృతజ్ఞతలు**

**ప్రజా వాయిస్/పాలకుర్తి/సెప్టెంబర్ 22**
వల్మిడి: వల్మిడి గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గౌడ సంఘం భవనం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన భక్తులు, గౌడ కుల పెద్దలు అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,కార్యదర్శి,కో-కార్యదర్శి,డైరెక్టర్స్ మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముందుకు వచ్చిన దాతలు, గౌడ కుల సభ్యుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు (కమిటీ సభ్యులు )దాతలకు, సహకరించిన గౌడ కుల సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఖభక్తులకు అన్నదానం చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్న దాతలను పలువురు అభినందించారు.

# జోగిపేట చేరుకున్న 'ఇస్కాన్' సభ్యుల బస్సు యాత్ర

**అత్తాపూర్ నుంచి జైపూర్ బయలుదేరిన ఇస్కాన్ సభ్యులు**

**జోగిపేటలో శ్రీక్రిష్ణ నామస్మరణతో నగర సంకీర్తన**

**ప్రజా వాయిస్ సంగారెడ్డి (జోగిపేట):**
హైదరాబాద్ అత్తాపూర్ 'ఇస్కాన్' సభ్యుల బస్సు యాత్ర మంగళవారం జోగిపేటకు చేరుకున్నది.
హైదరాబాద్లోని అత్తాపూర్లోని ఇస్కాన్ ఆలయంలోని సభ్యులు 30 మంది రాజస్థాన్ ముఖ్యపట్టణం జైపూర్లోని శ్రీరాధాగోవిందస్వామి ఆలయం వరకు ప్రత్యేకంగా రూ పొందించిన బస్సులో యాత్ర చేపట్టారు.



మార్గమధ్యంలో జోగిపేట చేరిన సందర్భంగా స్థానిక మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం. మల్లికార్జున్ గుప్త వీరికి వసతి కల్పించారు. ఈసందర్భంగా వీరంతా పట్టణంలో ప్రధాన వీధుల గుండా స్థానిక భక్తులతో కలిసి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా లయబద్ధంగా నృత్యం చేస్తూ శ్రీక్రిష్ణ నామస్మరణ తో నగర సంకీర్తన చేశారు. అనంతరం, క్లాక్టవర్ వద్ద ఉన్న హనుమాన్ మందిరంలో వీరంతా కలిసి ప్రత్యేక భజన చేసి సంకీర్తనను ముగించారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్ కులకర్ణి హనుమాన్ ఆలయ పూజారులు చిదిరె వెంకటరమణ శర్మ, దతుత శర్మ, పోలీస్ శంకర్ రావు, కమిటీ అధ్యక్షుడు మల్లికార్జుస్గుప్త, సభ్యులు పురం లక్ష్మణ్ గుప్త, రుద్రారం మాణయ్య, పుల్గం శ్రీనివాస్, ఎం. తోటయ్య గుప్త, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గంగయ్య గుప్త, వెంకటేశం, ఆంజనేయులు, కరుణేశ్వర్, పల్గుం క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



# చింతకుంటలో చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని చింతకుంట గ్రామంలో చేయూత సామాజిక భద్రతా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్హత పత్రాలను ఎంపీడీవో కోట ప్రసాద్ పరిశీలించారు. దరఖాస్తుదారుల పత్రాలు, అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేశారు. చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియలో ఎంపీడీవోలకు కీలక బాధ్యతలు ఉంటాయి. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా ఛత్రు నాయక్, ఉపసర్పంచ్ గాజిరెడ్డి మోహన్, పంచాయతీ కార్యదర్శి శాలిని పాల్గొన్నారు.

# కమనీయం చిన్నారి అక్షయ నృత్యం

**సినీ నటుడు సుమన్ అభినందనలు**

**(ప్రజా వాయిస్ షాద్‌నగర్)**
సాంప్రదాయ అలంకరణలో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం కన్నుల పండుగగా ఉందని సినీ నటుడు సుమన్ అన్నారు. సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో అభినందన సంస్కృత సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు జయంతి ఉత్సవాలలో భాగంగా 'అభినందన అక్కినేని



పురస్కారని ఎంపికై కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలను తిలకించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆధునిక సమాజంలోనూ మన సాంప్రదాయ కళలపై మక్కువ పెంచుకుంటూ చిన్నారులు కూచిపూడి నృత్యాన్ని అభ్యసించడం అభినందనీయమన్నారు. షాద్‌నగర్ పట్టణానికి చెందిన నాట్య నివేదాలయం కూచిపూడి గురువు భార్గవి శిష్య బృందం ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థులు తేజశ్రీ, నందిత, శ్రీయుక్త, ప్రణవి, ఆద్యశ్రీ, కాత్యాయిని, ఆరాధ్యతో పాటు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# పచ్చని చెట్లు భావితరానికి నిధి

**ప్రభుత్వ పాఠశాలలో పచ్చదనానికి శ్రీకారం**

**జిన్నారం ప్రజావాయిస్**
స్వచ్ఛతా హి సేవ-2026 కార్యక్రమంలో భాగంగా గుమ్మడిదల మండలం అనంతారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో చెట్లను నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం లక్ష్యంగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సర్పంచ్ కొమ్ముశీను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉట్ల యాదిరెడ్డి, వార్డు మెంబర్ గోస్కొండ సాయి రెడ్డి, సెక్రటరీ సురేష్ యాదవ్, ఉపాధ్యాయురాలు ఊర్మిళ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మన్నె స్వప్న, నాయకులు జింక గోపాల్, మన్నె మహేష్ యాదవ్ పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# 25వ ఏటా 25 రకాల మిఠాయిలతో.. సిద్ధి వినాయకుడు

**జిన్నారం ప్రజా వాయిస్**



గుమ్మడిదల శ్రీ సిద్ధి వినాయక సంఘం ఆధ్వర్యంలో 25వ వార్షిక అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. 2002లో ప్రారంభమైన అన్నప్రసాద సేవ 25వ ఏటలోకి అడుగుపెట్టిన సందర్భంగా 25 రకాల మిఠాయిలతో ప్రత్యేక విందు ఏర్పాటు చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 25 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం భక్తులను పంక్తుల్లో కూర్చోబెట్టి అరటాకుల్లో భోజనం వడ్డించారు. భక్తి, సేవాభావంతో కొనసాగుతున్న ఈ అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. పూజ్యపాదులు శ్రీ రాజయోగి వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు ఆశీస్సులు అందించారు. 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వాహకులు చేసిన ప్రత్యేక ఏర్పాట్లు భక్తులను ఆకట్టుకున్నాయి.



# హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం

**ప్రజావాయిస్, కీసర :**

కీసర మండలం, వెంకులోని గుట్ట-రాంపల్లి దాయరలోని హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం శ్రీ లక్ష్మీ గణపతి హోమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తుల విశేష ఆదరణతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న ఈ కార్యక్రమం ఘనంగా విజయవంతమైంది. ఈ పవిత్ర హోమ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ మహాగణపతిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. లోకక్షేమం, సర్వమంగళం, ప్రజల సుఖశాంతుల కోసం ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. హోమంలో పాల్గొన్న భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన భక్తులందరికీ దేవస్థానం ట్రస్ట్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డితో పాటు ట్రస్ట్ సభ్యులు కామసాని బాల్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, గరుగుల మల్లేష్,కామసాని శ్రీనివాస్ రెడ్డి, గాడి రాము,కందాడి పురుషోత్తం రెడ్డి, కందాడి వెంకట్ రెడ్డి,ద్యాగల సుధాకర్,కౌకుట్ల శ్రీకాంత్ రెడ్డి,బిట్ల గంగా సముద్రం తదితరులు పాల్గొన్నారు.




# గణేష్ నిమజ్జనం సందర్భంగా మద్యం దుకాణాలు, బార్‌లు మూసివేత

## మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 25 నుంచి 26 వరకు మద్యం విక్రయాలు బంద్

**ప్రజావాయిస్, ఘట్కేసర్ :**

మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో 2026 గణేష్ విగ్రహాల తుది నిమజ్జనం సందర్భంగా మద్యం దుకాణాలు, 2బీ బార్‌లు, కల్లు దుకాణాల మూసివేతకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మెడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా నిషేధ మరియు ఎక్సైజ్ అధికారి కార్యాలయం నుంచి 22 సెప్టెంబర్ 2026న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, సెప్టెంబర్ 25 ఉదయం 6 గంటల నుంచి సెప్టెంబర్ 26 సాయంత్రం 6 గంటల వరకు మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని వైన్ షాపులు, 2బీ బార్‌లు, కల్లు దుకాణాలను మూసివేయాల్సి ఉంటుంది. గణేష్ విగ్రహాల తుది నిమజ్జనం సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సమయంలో మద్యం దుకాణాలు, బార్‌లు, కల్లు దుకాణాల మూసివేతపై ఎక్సైజ్ యూనిట్‌కు చెందిన ఎస్‌హెచ్‌ఓలు, డీటీఎఫ్ అధికారులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు కఠిన నిఘా ఉంచాలని ఆదేశించారు. అలాగే, పేర్కొన్న కాలంలో ఎలాంటి ఈవెంట్ పర్మిట్లను ఆమోదించవద్దని కూడా స్పష్టం చేశారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రజలు, నిర్వాహకులు ప్రభుత్వ ఆదేశాలను పాటించి అధికారులకు సహకరించాలని సూచించారు.

# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంసమగ్ర అభివృద్ధే ధ్యేయం

**ఒక కోటి 93 లక్షల రూపాయలతో సెంట్రల్ లైటింగ్**

**రూ.25 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం..**

**3 లక్షల రూపాయల విరాళం..**

**పటాన్ చెరువు ప్రజా వాయిస్**

నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామంలో రూ. 25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను మంగళవారం ఉదయం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈదుల నాగులపల్లిలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కోసం తన సొంత నిధుల నుంచి రూ. 3 లక్షలు అందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఉపయోగపడే



మౌలిక వసతులను మరింతగా అభివృద్ధి చేస్తామని, అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

**ఒక కోటి 93 లక్షల రూపాయలతో సెంట్రల్ లైటింగ్**

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ డివిజన్ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను రూపొందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు 2దీఎఖ ఫేజ్ 1 నుండి ఉస్మాన్ నగర్ వరకు గల ప్రధాన రహదారి పైన గల సెంటర్ మీడియన్ పైన ఒక కోటి 93 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న విద్యుత్ దీపాల ఏర్పాటు పనులకు మంగళవారం ఉదయం ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెల్లాపూర్ డివిజన్ పరిధిలో జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం ద్వారా రాత్రి వేళల్లో ప్రయాణించే ప్రజలకు మెరుగైన వెలుతురు అందడంతో పాటు రహదారి మరింత సురక్షితంగా, సుందరంగా మారుతుందని పేర్కొన్నారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని, ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపురం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, డిఈ కృష్ణవేణి, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకాష్ గౌడ్ మళ్లీ గులాబీ గూటికేనా..?

**దానం ఎపిసోడ్‌తో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్చ**

**రాజేంద్రనగర్‌లో 'గులాబీ గుసగుసలు'**

**ప్రజా వాయిస్// రాజేంద్రనగర్:**

తెలంగాణ రాజకీయాల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారం మరోసారి చర్చకు దారితీస్తోంది. దానం నాగేందర్ అనర్హత వ్యవహారం కోర్టు వరకు వెళ్లడంతో,గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేల తదుపరి రాజకీయ అడుగులపై ఆసక్తి పెరిగింది. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పేరు కూడా స్థానిక రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. రాజేంద్రనగర్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న ప్రకాష్ గౌడ్,వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2009,2014లో టీడీపీ తరపున,2018,2023లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచారు. 2023లో బీఆర్ఎస్ తరపున విజయం సాధించిన ఆయన,2024లో కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఇప్పుడు రాజకీయ సమీకరణాలపై చర్చ మొదలైన వేళ,"ప్రకాష్ గౌడ్ మళ్లీ గులాబీ గూటికి చేరుతారా..?అన్న గుసగుసలు రాజేంద్రనగర్, రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి..దానం నాగేందర్ ఎపిసోడ్‌తో ఫిరాయింపు అంశం మళ్లీ తెరపైకి రావడం ఈ చర్చకు మరింత ఆసక్తిని తెచ్చిందని రాజకీయ వర్గాల్లో అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక అసలు ఆసక్తికరమైన ప్రశ్న మరోటి.,ప్రకాష్ గౌడ్ తిరిగి బీఆర్ఎస్ వైపు అడుగులు వేస్తే, గులాబీ పార్టీ తలుపులు తెరుస్తుందా..? ఆయనకు ఆహ్వానం పలుకుతుందా.? అన్నదే, దీనిపైనా రాజకీయ వర్గాల్లో భిన్నమైన చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. అయితే ఇవన్నీ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న ఊహాగానాలు మాత్రమే. ప్రకాష్ గౌడ్ తిరిగి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఆయన నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. బీఆర్ఎస్ నాయకత్వం నుంచి కూడా ఆయనను ఆహ్వానించినట్లు అధికారిక సమాచారం లేదు. అయినప్పటికీ, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నేత రాజకీయ అడుగు ఎటువైపు..? అన్నది సహజంగానే రాజేంద్రనగర్ రాజకీయాల్లో చర్చకు తావిస్తోంది. గులాబీ గూటి తలుపులు



తెరుచుకుంటాయా..?ప్రకాష్ గౌడ్ అడుగులు అటువైపు పడతాయా.?లేక కాంగ్రెస్‌తోనే ప్రయాణం కొనసాగుతుందా..? ప్రస్తుతం సమాధానం లేని ఈ ప్రశ్నల చుట్టూనే రాజేంద్రనగర్ రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ సాగుతోంది.



# మండల స్థాయి ఎస్ జి ఎఫ్

## క్రీడా పోటీలు ప్రారంభం

**ప్రజా వాయిస్.. వీపనగండ్ల**

మంగళవారం రోజున పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎా+ఖీ) మండల స్థాయి నిర్వహించడం జరిగింది. ఈ క్రీడలు మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలలు మరియు ఒక కస్తూర్బా పాఠశాల, మరియు గురుకుల పాఠశాల విపనగండ్ల, జూనియర్ కళాశాల వీపనగండ్ల విద్యార్థులు 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్రీడల్లో అండర్ 14 అండర్ 17 క్రీడల్లో బాలుర మరియు బాలికలు పాల్గొన్నారు. ఈ క్రీడల్లో కబడ్డీ, ఖో ఖో ,వాలీబాల్ గేమ్స్ నిర్వహించడం జరిగింది. ఇట్టి క్రీడల ప్రారంభోత్సవానికి స్థానిక గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ, స్థానిక ఎం.పీ.డీవో. నరసింహ, స్థానిక రెవెన్యూ అధికారి ఖానజమైనదిన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివ గౌడు మండల విద్యాధికారి నరసింహ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ హాజరై క్రీడలను ప్రారంభించడం జరిగింది. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో ఎంపిక జరుగుతుంది.

# భక్తి.. సేవ.. సంబరం!

## - మొరంగపల్లిలో ఘనంగా గణేశ నిమజ్జనోత్సవం

**ప్రజా వాయిస్/మోమిన్‌పేట్:**



వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో గణేశ నిమజ్జనోత్సవం భక్తిశ్రద్ధలు, ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. దుర్గాభవాని యూత్ ఆధ్వర్యంలో నిమజ్జనానికి బయలుదేరిన గణనాథుడికి గ్రామస్తులు భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకొని దుర్గాభవాని యూత్ సభ్యులు గ్రామ ప్రజల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. దీంతో గ్రామంలో భక్తి వాతావరణంతో పాటు పండుగ సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. యువత సమన్వయంతో నిమజ్జన కార్యక్రమం సజావుగా కొనసాగింది. భక్తి కార్యక్రమంతో పాటు అన్నదానం నిర్వహించిన దుర్గాభవాని యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. భక్తి, ఐక్యత, సేవా స్ఫూర్తితో గణేశ నిమజ్జనోత్సవాన్ని నిర్వహించడం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పిడుగు పాటుకు గురై మహిళ మృతి

**ప్రజా వాయిస్/అడ్డగూడూరు:**



పిడుగు పాటుకు గురై మహిళ మృతి చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని బొడ్డుగూడెంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సింగరి పద్మ (45) మంగళవారం తన వ్యవసాయ బావి వద్ద పని చేస్తుండగా అకాల వర్షం కురవడంతో చెట్టు కింద నిలబడి ఉండగా, పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి విలేకరులకు తెలిపారు. మృతురాలికి భర్త, కొడుకు, కూతురు ఉన్నారు.



# కొత్తపల్లి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు బొంతల దివ్యలక్ష్మి జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు.....

**ప్రజా వాయిస్/ నల్గొండ క్రైమ్**

నల్గొండ జిల్లా అనుముల మండలం కొత్తపల్లి ఎస్‌జీటీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు బొంతల దివ్యలక్ష్మికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని గుర్తిస్తూ ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్, శ్రీపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డీఈవో శశిధర్‌రావు, మాజీ ఎంపీపీ అనుముల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పట్ల బొంతల దివ్యలక్ష్మిని కుటుంబ సభ్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, సహచరులు, గ్రామస్థులు అభినందించారు. ఆమె మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.



# ఆసరా పింఛన్లకు అర్హుల ఎంపికపై ప్రత్యేక పరిశీలన

## పాల్వాయి గ్రామంలో దరఖాస్తుదారుల పత్రాలను పరిశీలించిన ఎంఈఓ నోముల యాదగిరి

**ప్రజా వాయిస్ : గుర్రంపోడు మండలం,**

నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలో ఆసరా పింఛన్ల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హుల పత్రాల పరిశీలన కార్యక్రమం మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. గ్రామంలో ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళల దరఖాస్తులను మండల విద్యాధికారి నోముల యాదగిరి పరిశీలించారు. దరఖాస్తుదారులు సమర్పించిన పత్రాలు, అర్హతకు సంబంధించిన వివరాలను పరిశీలించి నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ నోముల యాదగిరి మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్ అందేలా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి అక్రమాలు, అవినీతికి తావులేకుండా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పింఛన్లు అందించడమే లక్ష్యంగా ఈ పరిశీలన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ, ఉప సర్పంచ్ మంచిగంటి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి యాదయ్య, వార్డు సభ్యులు వెంకటాపురం యాదయ్య, కొండపల్లి గిరి, పల్లి మాసిన కొండల్ రెడ్డి, గట్టుపల్లి కరుణాకర్ రెడ్డి, గిరి శ్రీనివాస్, దరఖాస్తుదారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# పంటనష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

**ప్రజా వాయిస్ వేములపల్లి**

ఎలినినో ప్రభావంతో వర్షాలు కురవక ఎండిపోయిన పంట పొలాలకు ప్రభుత్వపరంగా తగిన పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు మంగళవారం నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెంలో బోరు బావుల కింద సాగు చేసి ఎండిపోయిన వరి పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు వానాకాలంలో బోరుబావులు చెరువుల కింద సాగుచేసిన పంట పొలాలకు భూగర్భ జలాలు అడుగంటడంతో పాటు విద్యుత్ కోతలతో పొట్ట దశలో ఎండిపోతున్నాయన్నారు ఇప్పటికే రైతులు ఒక్కొక్క ఎకరానికి 40000 మిర పెట్టుబడులు పెట్టి సాగు చేశారు తీరా పంటకు వచ్చే దశలో భూగర్భ జలాలు అడుగంటడంతో పంటలు ఎండిపోతున్నప్పటికీ సాగర్ ఎడమ కాలువకు పూర్తిస్థాయిలో నీరు అందించి ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు సీజన్ ప్రారంభ దశలోనే ప్రభుత్వం క్రాఫ్ హాలిడే ప్రకటించినట్లు నేడు ఈ పరిస్థితి దాపరించేది కాదని ఆయన అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఒక్కొక్క ఎకరాకు రూ 50 వేల నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్ నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి పాల్వాయి రామ్ రెడ్డి రెమడాల పరశురాములు పాదూరి గోవర్ధని సుకన్య, బిక్షం ప్రణీత్ రెడ్డి శ్రీనివాస్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు



# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజా వాయిస్ వేములపల్లి**

గర్భిణీలు బాలింతలు తమ ఆహారంలో చిరుధాన్యాలను ఆకుకూరలను తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ పరిమి రజని అన్నారు మంగళవారం నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని సల్కనూర్ రావులపెంట అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషకాహారం అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు ప్రతి మహిళ గర్భంధాల్చిన నాటి నుంచే తమ ఆహారంలో సంపూర్ణ పోషకాలు ఉండేలా చూసుకోవాలని తద్వారా పండంటి బిడ్డకు జన్మనివ్వడంతోపాటు రక్తహీనతకు గురికారని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జ్యోతి సుజాత శారద గర్భిణీలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు



# ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**ప్రజా వాయిస్ వేములపల్లి**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని మొల్కపట్నం గ్రామంలో మండపాల వద్ద ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలగిపోయి వర్షాలు కురిసి పాడి పంటలతో ప్రజలు ఆనందంగా ఉండేలా స్వామి వారిని వేడుకున్నారు అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొనగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు సర్పంచులు జక్రిపోతుల మౌనిక, దేశి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పిల్లల సందీప్ నారబోయిన సతీష్ ఉప సర్పంచ్ పేరెల్లి రమణ మండల పార్టీ అధ్యక్షుడు రేగేటి రవీందర్ రెడ్డి జిల్లా నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి ఎల్లారెడ్డి నాయకులు కందిమల్ల రాజశేఖర్ రెడ్డి పుట్టల కృపయ్య చల్లబైన సైదులు జానకి రాములు పృద్వి పాండు సైదులు రవీందర్ రెడ్డి, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు



# దాస్యం వినయ్ భాస్కర్ మీద జరిగిన పోలీస్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నం

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి**

ఎంజీఎం లో పెచ్చులూడి పేషంట్లపై పడడం ఎలుకలు పేషంట్లను కొరకడం పాములు ఎంజీఎం ఆసుపత్రిలో తిరగడం వీటన్నిటినీ ప్రశ్నించడానికి మాజీ చీఫ్ దాస్యం వినయ భాస్కర్ ఎంజీఎం ఆస్పత్రిని సందర్శించడానికి వెళ్తే పోలీసులు, మస్తీలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకున్న దాస్యం వినయ్భాస్కర్ ని మరియు బిఆర్ఎస్ నాయకులు, విద్యార్థి నాయకులను దాడి చేయడం వినయ్భాస్కర్ ని కడుపులో గుద్దడం గోరు మీద ఇనుప బూట్లతో తొక్కడం గట్టిగా ఒత్తడం వల్ల శ్వాస ఆడక వరంగల్లోని అజార హాస్పిటల్ లో ఎమర్జెన్సీ వార్డులో ట్రీట్మెంట్ తీసుకోవడం జరుగుతుంది వెంటనే ఇలాంటి చర్యలను ఖండిస్తూ సిపిని రాష్ట్ర ముఖ్యమంత్రి ని ఈ ఘటనకు సంబంధించినటువంటి పోలీసుల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యుత్ కొరత లేకుండా నాణ్యమైన విద్యుత్తు రైతులకు అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి కోటగిరి యాకాంతం

**తొర్రూరు ప్రజా వాయిస్**



విద్యుత్ కోతలపై రైతుల ఆందోళన వ్యక్తం చేస్తూ తొర్రూరు మండలంలోని పాత్రికేయ సమావేశంలోకోటగిరి యాకాంతం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో తరచూ విద్యుత్ కోతలు రైతులు లబోదిబో అంటున్నారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో తొర్రూరు మండల పరిధిలోని తరచూ విద్యుత్ కోతలు విధించడానికి నిరాశిస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేపడతామని అన్నారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తొర్రూరు మండల కార్యదర్శి కోటగిరి యాకాంతం అన్నారు వ్యవసాయ పనులు కీలక దశలో ఉన్న సమయంలో విద్యుత్ సరఫరా లో అంతరాయాలు ఏర్పాటుతో పంటలకు సాగునీరు అందకపోవడంతో పొట్టల మీదకు వచ్చిన వారి ఎండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కరెంటు వస్తు పోవడంతో రైతులు పొలం గట్ల పైన కరెంటు కోసం వేచి చూడవలసి వస్తుంది కాబట్టి విద్యుత్ కోతలు లేకుండా రైతులకు నాణ్యమైన విద్యుత్తును ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులను వారి డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు ఉచిత అల్పాహారం..పథకం ప్రారంభం

**జైపూర్, ప్రజా వాయిస్:**



జైపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మంగళవారం ఉచిత అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి. రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కూన భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై పథకాన్ని ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పలువురు విద్యార్థులు ఉదయం అల్పాహారం తీసుకోకుండానే కళాశాలకు వస్తున్నారని, దీంతో వారి ఆరోగ్యంపై ప్రభావం పడటంతో పాటు చదువుపై దృష్టి తగ్గే అవకాశం ఉందని ప్రజాప్రతినిధులు తెలిపారు. విద్యార్థులకు ప్రతిరోజూ పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా ఆరోగ్యంగా ఉంటూ చదువుపై మెరుగైన దృష్టి సారించేందుకు ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీఓ శ్రీపతి బాపూరావ్, ఎస్ఐ భూమేష్, నాయకులు విశ్వంభర రెడ్డి, సంపత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు శ్రావణ్ కుమార్, సతీష్, అంబాల రవి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# దుప్పెల్లి బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ ఎన్నిక

## గ్రామ శాఖ అధ్యక్షునిగా పల్సర్ నరసయ్య

**ప్రజా వాయిస్/ఆత్మకూరు(ఎం):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలోని దుప్పెల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామశాఖ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా మండల పార్టీ అధ్యక్షులు చందర్ గౌడ్ మాట్లాడుతూ దుప్పెల్లి గ్రామంలో పార్టీ బలోపేతానికి నూతన గ్రామశాఖ కృషి చేయాలని,కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసలను ప్రజల్లోకి తీసుకెళ్లి రైతులకు అండగా ఉండాలన్నారు. 420 హామీల అమలుకై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. అనంతరం నూతన గ్రామ శాఖను ఎన్నుకున్నారు.గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులుగా పల్సం నర్సయ్య,నీల చిన్న ముత్తయ్య, ఉపాధ్యక్షులుగా సయ్యద్,మద్దెల ఉప్పలయ్య,సహాయ కార్యదర్శులుగా ముక్కెర లింగస్వామి,యాస వెంకట్ రెడ్డి,యాదయ్య, ప్రచార కార్యదర్శి బాలాగోని వెంకన్న,యువజన అధ్యక్ష కార్యదర్శులుగా కన్నెబోయిన వెంకటేష్, పంగ మహేష్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరే బిక్షపతి, కట్టెల నర్సయ్య, మండల నాయకులు కావటి నర్సింహా, కన్నెబోయిన రాజేశ్వర్,కట్టెల గోపయ్య, నీల చంద్రయ్య, కాసుల నర్సయ్య, కన్నెబోయిన శంకరయ్య, ఎర్ర స్వామి, ఎలుగు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 4న జరిగే మాల విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగ సభను విజయవంతం చేయాలి..

**ప్రజా వాయిస్/అడ్డగూడూరు**

రోస్టర్ సవరణ సాధనకై అక్టోబర్ 4న ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఠాగూర్ ఆడిటోరియంలో మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్, మాల సంఘాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ ఆధ్వర్యంలో జరిగే మాల విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగ సభను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల సంఘం నేతలు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తక్కువ జనాభా కలిగిన మాలలను వెనుకబాటుకు గురి చేస్తే సహించేది లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రసంగాలు మానుకొని మాలలకు జరుగుతున్న అన్యాయం పట్ల వెంటనే స్పందించి రోస్టర్ సవరణ విధానాన్ని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు పిల్లి గంగయ్య, ఉప్పుల సైదులు, ఎలిజాల ప్రవీణ్, నీలం ప్రవీణ్ కుమార్, కరుణాకర్, శ్రీకాంత్, ప్రశాంత్, సతీష్, ప్రవీణ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు సమానంగా ఈడబ్ల్యూఎస్ వర్గాలకు కటాఫ్ మార్కులు కేటాయించాలి: రెడ్డి

## సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొబ్బల ఇంద్రారెడ్డి డిమాండ్

**ప్రజా వాయిస్/ఆత్మకూరు (ఎం):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని ఎమ్మెస్సార్ గార్డెన్ లో రెడ్డి సంక్షేమ సంఘం మండల సమావేశం బొబ్బల ఇంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు ఉప్పల ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ కానిస్టేబుల్ ఖాళీలు 7437 రిక్రూట్మెంట్ చేయడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసి డిసెంబర్ 26న కానిస్టేబుల్ , నవంబర్ 29న ఎస్సై పరీక్షలు నిర్వహిస్తున్న సందర్భంలో ప్రభుత్వం కటాఫ్ మార్కులను ప్రకటించిందన్నారు. ఎస్సీ ఎస్టీలకు 40 మార్కులు, బీసీలకు 50 మార్కులు, ఓసీలకు 60 మార్కులను ప్రకటించిన ప్రభుత్వం ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకు కూడా 60 మార్కులు కేటాయించడం అన్యాయమని ఈ డబ్ల్యూ వర్గాలకు బీసీలతో సమానంగా 50 మార్కులు కటాఫ్ గా పెట్టాలని రెడ్డి సంఘం మండల శాఖ డిమాండ్ చేస్తుందన్నారు. పోలీస్ నియామకాల ప్రి లి మీ న రి పరీక్షల్లో ఈడబ్ల్యూఎస్ వర్గాలకు సంబంధించిన కటాఫ్ మార్కులను తగ్గించి నియామక ప్రక్రియలో న్యాయం జరిగేటట్లు చూడాలని అన్నారు. సమావేశంలో నాయకులు యాస లక్ష్మారెడ్డి,యాస ఇంద్రారెడ్డి, యాసబుచ్చిరెడ్డి,మోహన్ రెడ్డి,బొబ్బల పద్మారెడ్డి, బొబ్బల అంజిరెడ్డి, జక్క శివారెడ్డి, కొండల్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాగం లక్ష్మారెడ్డి, సోలిపురం శ్రీనివాస్ రెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, జిల్లాల మల్లారెడ్డి, అనంత రెడ్డి, కోళ్ల మధుసూదన్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.